ప్రజాశక్తి

Vol. 7, no. 1

(Jul. 4, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 1

(Jul. 4, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 4-7-45 సంచిక 1

అస్తమయం

నలబది సంవత్సరాలకుపైగా ముట్నూరి కృష్ణారావుగారు ఆంధ్ర ప్రజానీకానికి సేవ చేశారు. 68వ యేట - జూన్ 23వ తేదీన జలోదరంవల్ల మద్రాసులో మరణించారన్నవార్త పత్రికలలో చూచాము. ఆంధ్రదేశం ఒక రత్నాన్ని కోల్పోయింది. తెలుగుపత్రికా లోకంనుంచి ఒకదివ్యతార రాలిపోయింది. ప్రజాసేవకులు పూజ్యులైనవారిని పోగొట్టుకున్నారు.

దివ్యతార రాలిపోయింది!

ముట్నూరి కృష్ణారావుగారి జీవిత విశేషాలు

మద్దుకూరి చంద్రశేఖరరావు

19వ శతాబ్దం చివరిభాగంలో మన దేశంలో రైల్వేలు, రహదారి సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఇతర ప్రపంచంతో సంబంధాలు ఎక్కువయ్యాయి. యూరపు దేశాలలోని పరిశ్రమలు, విద్య, సాహిత్యం, సంస్కృతి ఆంధ్రదేశంలోని మేధావులను ఆకర్షించాయి. ఆధునిక నాగరికతకు చిహ్నమైన బాలికా విద్య, వితంతు వివాహోద్యమం, సహపంక్తి భోజనంవగైరా సంఘ సంస్కరణలకు వీరేశలింగంగారు పునాదివేశారు. తెలుగుభాషలో నూతనసాహిత్య రూపాలను ప్రవేశపెట్టారు. నవ్యాంధ్ర జాతీయ వికాసానికి యుగపురుషు లయ్యారు.

ఆంధ్రదేశంలో బ్రహ్మసమాజోద్యమానికి రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు పునాది వేశారు. వారు బందరు నోబిల్ కళాశాలలో ఉపాధ్యాయులుగా వుండేవారు. వారిశిష్యులనేకమంది బ్రహ్మసమాజికులయ్యారు. ముట్నూరి కృష్ణారావుగారు, కోపల్లె హనుమంతరావు, పట్టాభి సీతారామయ్యగార్లు ఆ శిష్యగణంలోని వారే.

అంకురము

కృష్ణారావుగారు బందరులో ఎఫ్. ఏ. పరీక్ష తప్పారు. చదువు కొనసాగించడానికి మద్రాసు వెళ్లారు. ఆరోజులలో 'వందేమాతరం' స్వరాజ్యఉద్యమం విరివిగావుంది. బిపిన్ చంద్రపాల్ సంచారంచేస్తూ మద్రాసు వచ్చారు. ఆయన ఉపన్యాసాలు కృష్ణారావుగారిని ఆకర్షించాయి. చదువుకు స్వస్తి చెప్పారు. బిపిన్ చంద్రపాలును అనుగమించారు. వంగదేశంలో సంచారం చేశారు. నడుస్తున్న జాతీయ విద్యాసంస్థలను వీక్షించారు. మొలకలెత్తుచున్న స్వదేశీ పరిశ్రమలనుగాంచి, ఉత్సాహితులయ్యారు. అలాంటి విద్యాసంస్థలను, స్వదేశీ పరిశ్రమలను, తన జన్మభూమియైన తెలుగునాట స్థాపించాలని తలచి యింటికి తిరిగివచ్చారు.

రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి పరిచయంతో ఆధునిక సంస్కృతి, సాహిత్యంవల్ల ఆకర్షింపబడి, కృష్ణారావుగారు బ్రహ్మసమాజాభిమాని అయ్యారు. మన సమాజంలో వున్న కుళ్ళును తొలగించాలని, ఆంధ్ర సాహిత్యం, కళలు పెంపొందించాలని నేర్చుకున్నారు. పాలుగారి పరిచయంతో జాతీయ విద్య, స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించి ఆంధ్ర జాతీయ జీవితాభ్యుదయం కలుగజేయాలని పూనుకున్నారు.

బందరుకి రావడంతోనే కృష్ణారావుగారు 'కృష్ణా స్వదేశీ ఇండస్ట్రీస్' అను సంస్థను స్థాపించారు. సబ్బు ఫ్యాక్టరీ నొకదానిని పెట్టారు. 'కృష్ణా స్వదేశీ ముద్రాక్షరశాల' అను ప్రెస్సును పెట్టారు. సబ్బుపరిశ్రమ నష్టపడి అంతమొందింది. ప్రెస్సు మాత్రం నేటివరకు నిలచివుంది. ఇదే కృష్ణారావుగారి జీవనోపాధికి మార్గమయింది.

ఆ రోజులలో బందరులో 'కృష్ణాజిల్లా అసోసియేషన్' అను రాజకీయసంస్థవుండేది. విద్యావంతులు దానిలోచేరి భారత రాజకీయ సమస్యలను చర్చించేవారు. ఈ సంఘం తరపున కొండ వెంకటప్పయ్య, దాసునారాయణ గార్లు 'కృష్ణా' పత్రికను నడుపుతుండేవారు. గుంటూరును ప్రత్యేక జిల్లాగా విభజించాక వెంకటప్పయ్యగారు బందరు మకాం ఎత్తివేశారు. 'కృష్ణాపత్రిక' నిర్వహణాబాధ్యత నాటినుంచి ముట్నూరి కృష్ణారావుగారి హస్తగతమయింది.

ఆరోజులలోనే కృష్ణారావుగారి సహాధ్యాయులైన కోపల్లె హనుమంతరావుగారు ఎం. ఏ. ప్యాసయ్యారు. జాతీయ విద్యాభివృద్ధికి ఒకకళాశాల స్థాపించ పూనుకున్నారు. వారికి 'కృష్ణాపత్రిక'తో కృష్ణారావుగారు తోడుపీడై నిలచారు. ఆంధ్రులు విరివిగా సాయపడ్డారు. దాని ఫలితమే నేటికి బందరులో నిలచివున్న 'ఆంధ్రజాతీయకళాశాల.' ప్రారంభంలో నేషనల్ కాలేజీలో బి. ఏ. వరకు చదువు, ఇంజినీరింగు కళాశాల, కర్మాగారం, చిత్రకళాశాల వుండేవి. వీటిని నేడు తలచుకుంటూంటే నాటి ఆంధ్ర జాతీయోద్యమ నాయకులు ఎంత విశాలదృష్టి గలిగివున్నారో మనకు బోధపడుతుంది. ప్రజలలో విద్యావ్యాపకం జరగాలని, జాతీయవిద్య, స్వదేశీ పరిశ్రమలు, లలితకళలు పెంపొందాలని వారు తహతహ లాడేవారు. అందుకొరకు తమ శక్తికొలది కృషిచేసేవారు.

ఆంధ్రోద్యమం

యూరపు నాగరికతవల్ల ఆకర్షింపబడిన రఘుపతి వెంకటరత్నం నాయుడుగారికి కృష్ణారావుగారు శిష్యరికం చేశారు. భారతదేశాన్ని ప్రేమించాలని, బిపిన్‌చంద్రపాల్‌కు అనుచరుడుగా 'వందేమాతరం' స్వరాజ్యోద్యమంలోచేరారు. భారతస్వాతంత్ర్యోద్యమంలో చైతన్యంపొంది కృష్ణారావుగారు ఆంధ్రజాతి ఔన్నత్యంకొరకు పనిచేయసాగారు.

1906 నాటినుంచి కృష్ణారావుగారు ఆంధ్రదేశంలో బయలుదేరిన అభ్యుదయకరమైన ఉద్యమాలకు దోహదమిచ్చారు. తెలుగుప్రజలలో సాహిత్యగోష్ఠి, విద్యావ్యాపకం ప్రోత్సహించడానికి బయలుదేరిన ఆంధ్ర గ్రంథాలయోద్యమానికి 'కృష్ణా పత్రిక' చేయూతనిచ్చింది.

ఆంధ్రమహాసభను ప్రారంభించిన ముఖ్యులలో ముట్నూరి కృష్ణారావుగారొకరు. భారత స్వాతంత్ర్యాశయంనుంచే ఆంధ్రులు సర్వతోముఖంగా వృద్ధిచెందాలనే కోర్కె వారిలో బయలుదేరింది. ఆంధ్రుల కళలు, సాహిత్యం, అభ్యుదయం చెందడానికి ప్రత్యేకాంధ్రరాష్ట్రం కావాలనేనినాదం బయలుదేరింది. ఈకోర్కె 1913లో బాపట్లలో జరిగిన ప్రథమ ఆంధ్ర మహాసభలో తీర్మాన రూపందాల్చింది. వంగదేశాన్ని చీల్చడానికి బ్రిటిషు ప్రభుత్వంచేసిన ప్రయత్నాలను బెంగాలీ సోదరులు ఎదిరించి పోరాడారు. జయించి తమ జాతి ఐక్యతను కాపాడుకున్నారు. ఈ పోరాటాన్నిగమనించిన కృష్ణారావుగారు [illegible] ఆంధ్రజాతి కూడా ఔన్నత్యం పొందడానికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే ఉద్యమాన్ని లేవదీశారు.

క్రిందటి ప్రపంచ యుద్ధకాలంలో 'నేను ఆంధ్రుణ్ణి' అని చెప్పుకోడానికి మన యువకులు గర్వించేవారు. 'మద్రాసీలం కాము. మాకు వేరే రాష్ట్రం కావాలని' కోరేవారు. 1916లో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహాసభ యీ సమస్యకు ప్రాముఖ్య మీయవలెనని కాంగ్రెసును ఒత్తిడిచేసింది. లక్నోకాంగ్రెసు (1916) యీ విషయమై విచారించడానికి ఒక కమిటీని నియమించింది. వారు తెలుగు జిల్లాలను కలిపి కాంగ్రెసులో ప్రత్యేకరాష్ట్రంగా పరిగణించాలని సిఫారసుచేశారు. 1917 కలకత్తా కాంగ్రెసులో ఈ విషయం చర్చకు వచ్చింది. కృష్ణారావుగారు ఆంధ్రుల కోర్కెను అంగీకరించాలని ప్రచారం చేశారు. బాల గంగాధర తిలక్ అండను సంపాదించారు. గాంధీజీ, బీసెంటు వగైరాలు వాయిదా వేయాలని కోరినప్పటికి ఆంధ్రరాష్ట్ర తీర్మానం కాంగ్రెసు మహాసభచే ఆమోదించబడింది. ఆ తీర్మానం ప్రకారం కాంగ్రెసు నిర్మాణంలో భాషల ననుసరించి 21 రాష్ట్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ విధంగా ఆంధ్రులకోర్కె ప్రధాన రాజకీయ సంస్థ అయిన కాంగ్రెసు మహాసభచే అంగీకరించబడింది. ఆంధ్ర జాతీయోద్యమం ఒకడుగు ముందుకువేసింది.

గాంధీ భక్తుడు

తరువాత భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీయుగం ప్రారంభమైంది. యుద్ధకాలంలో చేసిన వాగ్దానాలను బ్రిటిషు ప్రభుత్వం భంగపరచింది. రౌలటుచట్టం, పంజాబు వధలు భారతదేశమంతటా అసంతృప్తిని రేకెత్తించాయి. గాంధీజీ నాయకత్వాన సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమయింది.

కృష్ణారావుగారు "కృష్ణాపత్రిక" ద్వారా 1919-20 నాన్‌కోఆపరేషన్ ఉద్యమ ఆశయాలను తెలుగు ప్రజలలో వ్యాప్తిచేసారు. వారి మంచి నేటివరకు గాంధీభక్తులైన కృష్ణారావుగారి "కృష్ణాపత్రిక" తెలుగునాట కాంగ్రెసు సందేశాన్ని ప్రచారం చేస్తోంది.

కృష్ణారావుగారు "కృష్ణాపత్రిక" ద్వారా తెలుగు ప్రజలకు చేసిన సేవ అపారం. క్రిందటి ప్రపంచసంగ్రామ కాలంలో వారి యుద్ధసమీక్ష వ్యాసాలు చదివినవారు యిప్పటికి మెచ్చుకుంటారు. సహాయ నిరాకరణ దినాలలో, సత్యాగ్రహోద్యమ కాలంలో, వారి కలం చిందులు అనేకమంది యువకులలో దేశభక్తిని రగుల్కొల్పాయి. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేటట్లు కర్తవ్యనిరతులను చేశాయి.

స్వాతంత్ర్య శంఖారావం వినిపించడమే కాదు. స్వాతంత్ర్య సమరంలో తనకు కూడా భాగం వుండాలన్నట్లుగా, కృష్ణారావుగారు 1930 ఉప్పుసత్యాగ్రహంలో చేరారు. సత్యాగ్రహోద్యమానికి ఆంధ్రరాష్ట్ర నియంతగా నియమింపబడ్డారు. జైలుకెళ్ళారు. గాంధీ - ఇర్విన్ సంధిలో బయటకువచ్చారు. మరల 1932 ఉద్యమంలో శిక్ష ననుభవించారు. బయటికి వచ్చినప్పటినుండి నేటివరకు తన కలం చిందులద్వారా ప్రజాసేవ చేస్తున్నారు.

అనుభవజ్ఞుడు

కృష్ణారావుగారు అనుభవజ్ఞులు. సంఘ సంస్కరణోద్యమ నాయకుల శిష్యులుగా బయలుదేరారు. వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్ర జాతీయోద్యమానికి తోడుపీడై నిలిచారు. గాంధీయుగంలో భాగస్వామి అయ్యారు. ఈవిధంగా మూడు తరాలకు చిహ్నమాయన. మూడు మహోద్యమాలకు ప్రభారకుడు; బంటు; నాయకుడు ఈ ఉద్యమాలతోపాటు ఆయన పెరిగారు; ఆయన భావాలు పెంపొందాయి.

ఎంతటి గొప్పవ్యక్తి అయినా, తాను పెరిగిన వాతావరణం పెట్టే హద్దులను దాటలేకపోవచ్చు. అదే విధంగా కృష్ణారావుగారుపోరపాట్లకు తావిచ్చిన సమయాలు కొద్దిగాలేకపోలేదు. చాలకాలంవారు (1930కి పూర్వం) జపానును జాతీయదుర (మిగతా 4వ పేజీలో)

పల్లెకోనతో పోటీ ఎవరు?

గుంటూరుజిల్లాలో 'ప్రజాశక్తి' నిధి

"ప్రజాశక్తి" పందుకు మా జిల్లాలో ప్రథమ తాంబూలం తిరుమలరావు యిచ్చిన పదివేలు. రాష్ట్రంలోకల్లా పాతికవేలు మొట్టమొదట వాగ్దానం చేసింది పల్లెకోన గ్రామం. శ్రీ తిరుమలరావు స్వగ్రామం.

కామ్రేడ్ సుందరయ్య కోరిన రు 6 లక్షల్లో రు. 1,25,000 లు గుంటూరుజిల్లా వంతు. మొదట గుండె దడదడ మన్నది. పార్టీసభ్యులు, సానుభూతిపరులు సామాన్యులైన రైతుకూలీలు. గత రెండేండ్లనుంచి లక్షకు పైగా పార్టీపదు యిచ్చారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నులైన సభ్యులు మహాసభలకూ, పార్టీ సమావేశాలకూ, ప్రజాసమస్యల్లో ప్రయాణాలకూ, భోజనాలకూ అయ్యే ఖర్చులు తలమీంచి భరించుకుంటున్నారు. పార్టీ ఆర్గనైజర్లు లోగడనే సమస్తస్వం పార్టీకియిచ్చారు. ఇక, ఈ రు. 125000 ఎక్కడనుంచి వస్తుంది? అనే అనుమానం మమ్మల్ని పీడించసాగింది.

కాని ప్రజాసమస్యల్లో పార్టీ పెంపుదల, జాతీయ ప్రతిష్టంభన కాలంలో పార్టీరాజకీయ పోషణపొందిన సభ్యులు, సానుభూతిపరులు, బాలబాలికలు, మాతాపితలు, రైతు-కూలీలు పొట్టిబోయారనే మా భ్రమ పటాపంచలయింది పల్లెకోన జనరల్‌బాడీ సమావేశంలో. ప్రజాశక్తి అనంతం అనిపించింది.

జూన్ 19, 20 తేదీలలో తెనాలి - రేపల్లె తాలూకా జనరల్‌బాడీ సమావేశాలు తెనాలి-పల్లెకోనలలో జరిగాయి. కామ్రేడ్ చంద్రం ("ప్రజాశక్తి" సంపాదకులు) జాతీయ అంతర్జాతీయ రాజకీయాలను వివరించారు. ఆంధ్ర కాంగ్రెసు నాయకుల అభివృద్ధి నిరోధక పోకడ కాంగ్రెసు సాంప్రదాయాలకే విరుద్ధమని ఉదాహరణలతో ఎత్తిచూపారు. నేటి ఆంధ్ర దినపత్రికలు అడుగడుగునా అబద్ధ ప్రచారానికే పల్లకీలెత్తుతూ, విశాఖనుండి మద్రాసువరకు, మచిలీపట్నం నుండి బళ్లారి వరకూ చెలరేగిన ప్రజాఉద్యమ చైతన్యాన్ని, రాయలసీమ తెలంగానాలలో అభివృద్ధయిన ఆంధ్ర జాతీయవికాసాన్ని ఎలా మరుగుపెట్టుచున్నారో తేటతెల్లం చేశారు. "ప్రజాశక్తి" దినపత్రిక కావడం ఎంత అవసరమో వాక్రుచ్చారు. దినపత్రికకు పర్మిషన్ పొందడానికి ఆందోళన, నిర్వహణకు ఆర్థిక సాయం అర్థించారు.

★

తెనాలి తాలూకా

విజ్ఞప్తి చేయకపోయినా, రు. 5000 వాగ్దానం చేశారు గతమాసంలోనే. కామ్రేడ్ చంద్రం ఇప్పుడు విజ్ఞప్తి చేయగానే ఒక సానుభూతిపరుడు వెయ్యిరూపాయలు వాగ్దానం చేశాడు. మరొక సానుభూతిపరుడు రు. 516 లు అన్నాడు. ఫిర్కా ఆర్గనైజరు కంఠంనేని గోపాలరావు రు. 1116లు. మరొక అమృతలూరు పార్టీఆర్గనైజరు రు.1000 లు వాగ్దానం చేశారు. మొన్నీమధ్యనే పార్టీఫండుకు వెయ్యి రూపాయలు యిచ్చిన మరొక ఫిర్కా ఆర్గనైజరుయొక్క రు. 20వేల ఆస్తి వ్యాజ్యంలో పోయింది. ఉన్న నాలుగైదుఎకరాల్లో 8మందిని పోషించాలి. అయినా పార్టీ పిలుపుకు పేదరికం అడ్డా? మరొకవెయ్యి "ప్రజాశక్తి"పందుకు యిస్తానని కబురు: ప్రక్కనే కూర్చున్న వృద్ధమూర్తి. పార్టీసభ్యుడు లావు సుబ్రహ్మణ్యంగారు. పెద్దతనం వచ్చినా త్యాగానికి తీసిపోతానా అని రు. 1116 లు ప్రకటించమన్నారు గంగాధరరావుతో. కామ్రేడ్స్ మంగ నటిరావు, మండవ వెంకటేశ్వర్లు, పొత్తూరి శ్రీనివాసరావుగార్లు తలొక 500 లు వాగ్దానాలిచ్చారు. కంఠంనేని కోటేశ్వరరావు మరొక రు 500 లు. నిత్యము "వెంగమ్మ" నాటక పారాయణం జరిగే యడ్లపల్లిలో పార్టీ కార్యక్రమాన్ని అమలు జరుపుకున్న అలపర్తి నరసింహారావు రు 500 లు అన్నాడు. గ్రామ గ్రామంనుంచి కామ్రేడ్సు నిలబడి వాగ్దానాలు చేశారు. కుట్టుపనివల్ల పొట్టపోసుకునే దర్జీపనివారు దాదాపు 25 మంది తలకొక మూడూ, నాలుగూ వాగ్దానాలిచ్చారు. కొల్లూరు, అమృతలూరు, కరెవరం వ్యవసాయ కూలీలు శక్తికొలదీ కానుకలిచ్చారు.

మొత్తం తెనాలి తాలూకా కామ్రేడ్సు రు. 20 వేలు వాగ్దానం చేశారు. మరొక 10 వేలయినా పూర్తిచేయాలి. జిల్లా రాజకీయాల్లో ముందుండి, నిత్యమూ ప్రజా ఉద్యమ విచ్ఛిన్నకారుల నెదుర్కొంటూన్న తెనాలి తాలూకా కామ్రేడ్సు వెనకపడడం అసంభవం. తప్పక కోటాను మించుతారని ఆశించుతున్నాం.

★

రేపల్లె తాలూకా

కామ్రేడ్ చంద్రం పల్లెకోన స్టేషనులో రైలు దిగాడు. 100 మంది బారులుతీరి, "ప్రజాశక్తి" సంపాదకునికి విప్లవ సెల్యూట్‌తో స్వాగతమిచ్చారు విశేషం ఏదో ఉన్నదని వీరిఉత్సాహమే చెబుతోంది. 200 మంది సమావేశంలో కామ్రేడ్ చంద్రం తన పిలుపిచ్చాడు.

కాటూరులో కనకవర్షం కురిస్తే, పల్లెకోనలో రత్నాలవర్షం కురిసింది. గ్రామ మహిళా ఉద్యమ నిర్మాతలు, అక్కడి పార్టీ వనితలకు మాత, అయిన కామ్రేడ్ నాదెళ్ళ సుబ్బమ్మగారు 5వేలవాగ్దానం ప్రకటించింది. మరొకసోదరిమణి రు.2500 అన్నది. కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. ఆమె అడుగుజాడల్లో పెరిగిన మరిద్దరు బాలికలు చెరొక రు. 116 లు చెప్పారు. తిరుమలరావుతో కామ్రేడ్ లక్ష్మీబాయి రు. 1116 లు వాగ్దానమంది. మొత్తం 14 గురు మహిళలు రు. 9800 ల వాగ్దానంచేశారు.

పార్టీ అండతో అభివృద్ధయిన సోదరత్రయం వరుసూరి రామకృష్ణయ్య, వర్దయ్య, అమరయ్యగారలు (పల్లెకోన). అట్లాగే మాపుండరీ రామారావులూను (వెల్లటూరు). మొన్న మొన్న వచ్చిన వల్లూరి సుబ్బారావు బ్రదర్సు (బేతపూడి). రామకృష్ణయ్య యిదివరకే రు 1000/- పార్టీపదు ఇచ్చారు మరొక రు 116/- యిచ్చాడు. వర్దయ్య రు 200 ఇచ్చాడు అవివాహితుడు, బాల యువజన సంఘాలకు బాధ్యుడు అమరయ్య రు 1116లు చెప్పాడు. పుండరీబ్రదర్సు తండ్రివాటుద్దిద్దలైనా రు 500/- అన్నారు. 14 ఏండ్ల నాగభూషమ్మ తనవంతు రు. 116 లు ప్రకటించింది.

నల్లూరి బ్రదర్సు నాలుగు వందల వాగ్దానం. సామాన్య రైతుకుటుంబాలలో పుట్టి పెరిగిన కాంతారావు, బాపారావుగారలు చెరొక రు. 1116 లు ప్రకటించి, త్యాగశక్తికి వన్నె దెచ్చారు. యీ మధ్యనే పార్టీలోకి వచ్చిన సీతారామయ్య (వెల్లటూరు), వెంకట నర్సయ్య (పల్లెకోన), లు 500/-, 620/- వరుసగా వాగ్దానంచేశారు. కంఠంనేని వెంకటరత్నం లోగడ చేసిన వాగ్దానం 2 వేలు చెల్లించి మరొక 660/- యిస్తానని చెప్పారు. మిగతా కామ్రేడ్సు వందా, రెండువందలు వాగ్దానాలు చేశారు.

చేనేత దంపతులు బొప్పన కోటయ్య, సీతారామమ్మగారలు (పమిడిపర్రు) 1932లో జైలుకెళ్ళారు. పేదరికంతో పెనుగులాడుతూనే పార్టీపని చేస్తున్నారు. కాని "ప్రజాశక్తి" పిలుపుకి రు 100 లిచ్చారు. "వెల్లటూరు గాంధి" అని పేరు - కుచేలుడు జ్ఞప్తికొస్తాడు: కామ్రేడ్ పమిడిముక్కల రాఘవయ్య రు 50/- లు వాగ్దానం.

కష్టజీవుల పట్టుదల

మోతుబరిగ్రామమైన పల్లెకోన పాతికవేలు ఇచ్చింది. కష్టజీవులుమాత్రం వెనుకబడతారా? అడిగినపుడల్లా పార్టీకి ఆతిధ్యమిచ్చే వడ్రంగి కామ్రేడ్సు బలరామయ్య, వీరాస్వాములు రు. 50, రు. 25 లు వాగ్దానంచేశారు. రైతుల వద్దజీతానికున్న ఉయ్యూరుబసవయ్య రు20లు వాచిరిపేరరు హనుమంతరావు రు 20 లు. పప్పుఅమ్మే బలరామయ్య రు 200 లు, కాంపొందరు రు 75 లు వాగ్దానాలు చేశారు. వెల్లటూరు వాగ్దానాలు వింటే, కష్టజీవుల ప్రదర్శనశాలా యిది! అనిపించింది. వడ్రంగులు, కప్పెలు కొట్టేవారు, అరటికాయ అమ్మేవారు, బోడాదుకాణంతో జీవించేవారు అంతా "ప్రజాశక్తి" పందుకు వాగ్దానాలిచ్చారు. పొన్నపల్లిలో పొద్దస్తమానం చాకిరి చేసే రెడ్డి కామ్రేడ్సు సమిష్టికూలి సంపాదనతో రు 75 లు యిస్తామన్నారు. బేతపూడి, ముత్తుపల్లి, బెల్లంవారిపాలెం పమిడిమర్రు, చోడాయిపాలెం వ్యవసాయ కూలీలు ఉమ్మడి కష్టంతో "ప్రజాశక్తి"కి కానుకలివ్వ శపధంబూనారు. చేనేత రంగంలో ప్రగడ కోటయ్య వచ్చి అబద్ధాల నెదుర్కొని విలవిలలాడుతున్న చేనేత పారిశ్రామిక కామ్రేడ్సు తలొకనాల్గూ అయిదూ వాగ్దానం చేశారు. కష్టజీవులశక్తే ప్రజాశక్తి. ఆప్రజాశక్తి కొరకే దిన మొకగండంగా గడిపే నిరుపేదలు దీక్షతో ఎదురుచూస్తున్నారు.

మా తాలూకాలోకల్లా చిన్న తాలూకా రేపల్లె. కాని దృష్టి భారీ. జిల్లాకమిటీ రు 20 వేలు ఆశించింది. మా రామకృష్ణయ్య వాగ్దానం 500 తో కలిపి మొత్తం ఇప్పటికి 30వేలు దాటింది. మరో రు. 5 వేలు అయినా వసూలు చేయగలం అని ఆర్గనైజర్లు అంచనా వేస్తున్నారు. నాకు జన్మస్థానమైన రేపల్లెతాలూకా ఉత్సాహంచూచి మురిసిపోయాను.

"ప్రజాశక్తి" పందుకు సర్వస్వం సమర్పించాలనే ఉత్సాహం ఎందరో కామ్రేడ్సును ముంచెత్తుతోంది. ఉన్నది ఎకరమొ రెండో అయినా, అంతా యివ్వాలని కోరిక. కామ్రేడ్ మండవ వెంకట్రామయ్యకున్నది యకరంపర. అంతాఅమ్మిఇస్తానంటే [illegible] అని రు. 200 లు యివ్వమన్నాం. అలాగే కామ్రేడ్స్ కొత్తపల్లి రంగారావు, [illegible] కోటేశ్వరరావులు రు. 2500, రు. [illegible] లు తీసుకున్నదంతా యిస్తామంటారు. ఆలోచించి నిర్ణయిస్తామని అనవలసి వచ్చింది.

★

సత్తెనపల్లి తాలూకా

సత్తెనపల్లి బీదతాలూకా. రాజకీయంగా [illegible] కనపున్నా, ఆర్థికసమస్య వచ్చేసరికి [illegible] బిగుతుందనుకున్నా. కాని కామ్రేడ్స్ త్యాగశక్తితో ముందుకొచ్చారు.

ఆహారసమస్యలో కృషి చేస్తున్న డాక్టరు శీతారామశాస్త్రిలేచి 2 వేలు వాగ్దానం చేసి అందులో రు 1500 తీసియిచ్చారు. ఇది పార్టీ సభ్యులలోను, వచ్చిన సానుభూతిపరులలోను ఉత్సాహాన్ని కలిగించింది. [illegible] భద్రయ్య రు.1116లు అన్నాడు. తాలూకాలో నిరుడు, ముందేడు కరువు సూచనలు [illegible] పించినై. ఆహారసమస్య మరీ క్లిష్టమైనప్పుడు కో-ఆపరేటివ్ స్టోర్సును ఏర్పరిచారు. 10 మంది పార్టీ కామ్రేడ్స్ తమ ఆరోగ్యాన్ని కోల్పోతూ కూడా రోజుకు 14 గంటలు పనిచేశారు. సంవత్సరాదాయంలో 12 వ వంతు యివ్వమన్న జోషీ పిలుపు విన్నారు. కామ్రేడ్స్ వెంకట్రామయ్య రు. 116 నాగభూషణం రు. 70 లు: అప్పలస్వామి రు. 75 లు: బ్రహ్మానందరెడ్డి రు. 40, తమ తమ 2 నెలల జీతాలు యిచ్చారు. డాక్టరు వెంకటేశ్వరరెడ్డి, ఎమిరెడ్డి రామిరెడ్డి గారలు తలా రు 500లు చొప్పున వాగ్దానాలు. మాస్వాతంత్ర్య సైనికుడు లక్ష్మయ్య మరల రు. 116 లు అన్నాడు. ప్రజాసేవకుల పని నిత్యంచూస్తున్న సానుభూతిపరులు మాదా 500 పి. గురునాధం రు 300 లు, నరసింహారావు రు. 200 లు, కొర్లి వెంకటరెడ్డి రు. 116 వాగ్దానాలుప్రారంభించారు. 4 ఎకరాలున్న సామాన్య రైతు, పార్టీసభ్యుడు కర్లాకోటిరెడ్డి రు.100లు యిస్తానన్నాడు. ఈ కొద్దిమొత్తాన్ని యివ్వవచ్చునా, అంటూ పేదరైతు గంగసాని వెంకటరెడ్డి లేచి రు. 10లు చేతికందిచ్చారు. అధ్యక్షతవహిస్తూ చూస్తున్న కామ్రేడ్ వావిలాల తనకున్న వాచ్, పంచి, మరొక రు. 50 లు యిచ్చారు. తామువ్రాసిన "సంస్థానాలు" పుస్తకాల అమ్మకంపై వచ్చిన మొత్తాన్ని ఇస్తానన్నారు. దీంతో కొత్తగావచ్చిన దామంచర్ల వెంకటేశ్వర్లుగారు (హాస్పేట నగరం) అత్యుత్సాహంతో తనవుంగరం పార్టీకిచ్చారు. 5, 6 మార్లు జైలుకేగిన దుర్భాకృష్ణమూర్తి తన బీరువా యిస్తానన్నాడు భార్య హనుమాయమ్మగారు మరల రు. 116 లు వాగ్దానం చేసింది. తూర్పు తాలూకాలవారితో తూగలేకపోయినా, తమ తమ ఏరియాలకు కోటాలు తీసుకున్నారు అయిదు వేలవరకు. మొత్తం రు. 15,500-0-0లు దాటినై వాగ్దానాలు.

ప్రజాఉద్యమాన్ని నిత్యమూ నిర్మించుతూన్న ప్రజాసేవకులు స్వాతివానకెదురుచూసే ముత్యపు చిప్పలవలె "ప్రజాశక్తి" దినపత్రికకై ఎదురు చూస్తున్నారు. ఆంధ్ర ప్రజలు కూడా యిందుకు అండగా నిలబడి ఆందోళనచేసి దినపత్రికను పొందింపాలి.

— మా విలేఖరి

సిమ్లా సమాలోచనలు

— మా సిమ్లా విలేఖరి

దుర్భరమైన ఆర్థిక సంక్షోభంతో కృంగి కృశించే భారతీయ ప్రజలు సిమ్లాలో సమావేశమవుతూన్న తమ నాయకులమీద దృష్టిని నిగిడ్చారు. హేయమైన ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభన అంతమొంది, జాతీయ నాయకులతో కూడిన ప్రజాప్రభుత్వ స్థాపనకై దేశం ఎదురుచూస్తూంది.

వేవెల్ సూచనల ద్వారా మరో అడుగు ముందుకు వేయాలనే ఆదుర్దా యిక్కడి నాయకు లందరిలోనూ కనిపిస్తోంది.

హిందూమహాసభవారు సిమ్లాసమావేశాన్ని పాకిస్తాన్ సమావేశమని ఎంత నిందించినా, యిక్కడ చర్చించబడుతూన్న సమస్య పాకిస్తాన్ కానేకాదని ప్రతివారికీ తెలుసు. వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతోగూడిన తాత్కాలిక జాతీయ ప్రభుత్వస్థాపనయే యీ సమావేశం యొక్క ఉద్దేశం.

ఇక్కడ, ఏపక్షం వారిని కదిల్చినాసరే, "సమావేశం జయప్రదమై తీరాలి," "ఈసారి నాయకులు సమాధానానికి వచ్చితీరాలి," అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. నాయకులుకూడా ఈ పట్టుదలతోనే చర్చలు సాగిస్తున్నారు.

నాయకులకు స్వాగతం

అందరికంటె ముందు సిమ్లా చేరింది జిన్నాగారు. ప్రజలాయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, గుమాస్తాలు-ముఖ్యముగా ముస్లింలు - ఆఫీసుల్లోంచి పరుగెత్తుకొచ్చి ఊరేగింపులో చేరారు. తరువాత వరుసగా ఆజాద్, గాంధీజీ, మొదలైన వారొచ్చారు. వీరందరికి వేలకొలది ప్రజలు స్వాగతమిచ్చారు. హిమాలయ పర్వత లోయలలో నివసించే "పహాడీ" కొండజాతులవారు - స్త్రీలు, పురుషులు, బిడ్డలు- గుంపులు గుంపులుగా వచ్చి, ఊరేగింపుల్లో చేరారు. 7000 అడుగుల ఎత్తునవున్న ఈవేసంగి విశ్రాంతికేంద్రం, ఉన్నత ప్రభుత్వోద్యోగులకు, ఐ. సి. ఎస్. దొరలకు, సంస్థానాధీశ్వరులకు మాత్రమే నిలయమై ఉండేది. నేడో! బయటినుంచి వివిధ పక్షాల ప్రముఖులు, ప్రజలు సుమారు 10 వేలమంది చూడ్డానికి వచ్చారు. కాంగ్రెసు, లీగ్ జండాలు, స్వాతంత్ర్య నినాదాలు, వలంటీర్లు, ఊరేగింపులు - వీటితో సిమ్లా వాతావరణం పూర్తిగా మారిపోయింది.

సమావేశం

25 వ తేదీ 11 గంటలకు సమావేశం ప్రారంభమైంది. నాయకులు ఒకరి తరవాత ఒకరు వరుసగా వైస్రాయి భవనంలో ప్రవేశిస్తూంటే, ప్రజా సమూహం ఉత్సాహంతో జేజేలుకొట్టారు. 10 మంది హిందూమహాసభ వలంటీర్లు, "ఈ పాకిస్తాన్ సమావేశాన్ని బహిష్కరించండి!" అని కేకలు వేస్తూంటే, సముద్రంలో కాకిరెట్టవలె అవి అంతర్ధానమయాయి.

సమావేశం వైస్రాయి ఉపన్యాసంతో ప్రారంభమైంది. అన్ని పార్టీలవారు సహృద్భావంతో సమావేశాన్ని జయప్రదం చేయమని వైస్రాయికోరారు. సాయంత్రం 5 గంటల వరకు చర్చలు సాగాయి. వేవెల్ సూచనలలోవున్న ముఖ్యసూత్రాలు మూడు. అవి: జపానుకు వ్యతిరేకంగా యుద్ధకృషిలో పాల్గొనడం; యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమానికి తోడ్పడ్డం; శాశ్వతమైన నూతన రాజ్యాంగ నిర్మాణానికి కలిసి ప్రయత్నం చేయడం. ఈసూత్రాలకు ప్రతినిధులందరూ తమ అంగీకారాన్ని తెలియజేశారు. వీటో అధికారం విషయంలో, యిదివరకు కాంగ్రెసు మంత్రివర్గాల కివ్వబడిన హామీవంటి హామీనే యిచ్చినట్లూ, "పెద్దమనుష్యుల మధ్య ఒడంబడిక"వంటి ఒడంబడిక జరిగినట్లూ, రూఢిగా తెలుస్తోంది.

రెండవరోజు తిరిగి చర్చలు ప్రారంభమయాయి. కొంతవరకు చర్చలు జరిగాక, సమావేశం వాయిదా వేయబడింది. వివిధ పక్షాలవారు కలిసి సమాలోచనలు జరిపి, నిర్ణయాలు చేయవలసిన రెండవదశకు సమావేశం వచ్చిందని ప్రకటన వెలువడింది. కాంగ్రెసు తరపున ఆజాద్ సమావేశంలో ఈ క్రింది సూత్రాల ఆధారంపై ఉపన్యసించినట్లు తెలుస్తోంది:

1. కాంగ్రెసు భారత జాతీయసంస్థ. హిందూ ప్రతినిధుల్ని మాత్రమే కార్యనిర్వాహకవర్గానికి సూచించాలనడం కాంగ్రెసు సిద్ధాంతానికే విరుద్ధం. కాంగ్రెసుకు అన్ని మతాలవారిని సూచించేహక్కు ఉండాలి.
2. ఇతర విషయాలతోపాటు దేశరక్షణ విషయంలో నూతన ప్రభుత్వంయొక్క సలహాలను మన్నించాలి.
3. రాష్ట్రాలలో బలవంతంగా పైనుంచి సంయుక్త మంత్రివర్గాలను స్థాపించకూడదు.
4. రాజకీయ ఖైదీ లందరిని విడుదలచేయాలి.

ఈ అంశాలన్నిటిలో లీగు వ్యతిరేకిస్తున్నది మొదటిది. ముస్లిం సభ్యుల్ని సూచించేహక్కు ముస్లింలీగుకి మాత్రమే ఉండాలని లీగ్ అభిప్రాయం. నిమ్నజాతులవారిని, ముస్లింలను తప్ప మిగతా హిందువుల్ని మాత్రమే కాంగ్రెసు సూచించాలని జిన్నాగారి దృక్పథం.

హిందువులు, ముస్లింలు కొత్త ప్రభుత్వంలో సమానంగా ఉండాలనే సూత్రాన్ని కాంగ్రెసు అంగీకరిస్తోంది. కాని, హిందూ సభ్యుల్ని మాత్రమే కాంగ్రెసు సూచించాలను వాదాన్ని కాంగ్రెసునాయకు లంగీకరించడంలేదు. అనగా, కాంగ్రెసుయొక్క జాతీయస్వభావాన్ని ముస్లింలీగ్ గుర్తించడం లేదన్నమాట. కాంగ్రెసులో హిందువు లెక్కువగానే ఉండవచ్చు. కాని, 50 సంవత్సరాల జాతీయోద్యమసాంప్రదాయం కాంగ్రెసుకు ఉంది. అట్టి సంస్థను హిందూసంస్థగా తోసివేయడం సబబుకాదని యిక్కడివారంతా అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, ముస్లింలీగ్ అధిక సంఖ్యాక ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తోందని గాంధీజీ గుర్తించినట్లుగానే, లీగ్ కూడా కాంగ్రెసును ప్రధాన జాతీయ సంస్థగా అంగీకరించవలసియుంది.

రెండవరోజు సమావేశంలో జిన్నా కాంగ్రెసు హిందూ సంస్థ అంటూ తూలనాడుతూంటే, ఖాన్ సాహెబు లేచి, "నేను ముస్లిమునా? హిందువునా? చెప్పండి" అని సవాలు చేశాడు. వేవెల్ వీరిద్దరినీ సర్దవలసివచ్చింది. "కాంగ్రెసులోవున్న సభ్యులందరూ కాంగ్రెసువాదులు; ఏ సంస్థయొక్క స్వభావమైనా ఆ సంస్థలోవున్న సభ్యుల్నిబట్టే వుంటుంది" అని వైస్రాయి అన్నాడు.

ఈ విషయంలో వేవెల్ దృక్పథం యేమంటే, 5 గురు ముస్లిం సభ్యులలో ముగ్గురు లీగ్‌కి చెందినవారు, ఒకరు లీగుకి చెందని సభ్యుడు, ఒక జాతీయ ముస్లిం - ఉండాలి. హిందువులలో ముగ్గురు కాంగ్రెసువాదులు, ఒక హిందూ మహాసభ సభ్యుడు. దళాల్‌వంటి ఏ పార్టీకి చెందని వ్యక్తి ఒకరు-ఉండాలి. మొత్తంమీద కొత్తకార్యనిర్వాహకవర్గంలో హిందువులు - ముస్లింలు సమానంగా ఉండకపోతే దేశంలో మతసామరస్యం, శాంతి ఉండవని వైస్రాయి అభిప్రాయం.

రాజీ ప్రయత్నాలు

ఈ సమస్యను పరిష్కరించడానికి భులాభాయిదేశాయి, రాజాజీ, గోవిందవల్లభపంతు, ఇఫ్తికారుద్దీన్ (కాంగ్రెసు) గారలు - లియాఖత్‌అలీఖాన్, మాందూత్‌నవాబు (ముస్లిం లీగ్) మొదలైనవారు తీవ్రకృషిచేశారు. కాని వీరిప్రయత్నాలు విఫలమయాయి. కాంగ్రెసు - లీగ్ దృక్పథాలమధ్య సామరస్యం కుదరలేదు. వివిధపార్టీల ప్రతినిధులు అంగీకారానికి రాజాలకపోతే, కొత్త కార్యనిర్వాహకవర్గానికి వేరువేరుగా కొన్నిపేర్లు సూచించవలసిందనీ, యిందుకుగాను సమావేశం జులై 14వ తేదీకి వాయిదాపడిందనీ వైస్రాయి ప్రకటించాడు 29 వతేదీని. ఈలోగా, కాంగ్రెసుముస్లింలీగ్ వర్కింగ్ కమిటీలు సిమ్లాలోసమావేశ మవుతున్నాయి. ముస్లిం లీగ్ కాంగ్రెసును జాతీయసంస్థగా గుర్తించి, ఇప్పుడైనా కలసి ఒక జాబితాయిచ్చేపక్షంలో, అందరికీ అంగీకారయోగ్యమైన సమాధానం; లేకపోతే, వేవెల్ వైస్రాయి హోదాతో యిచ్చే సమాధానం! ఈ రెండేమార్గాలు కనబడుతున్నాయి.

★ సంపాదకీయం

రాజమండ్రి డిటెన్యూల అవస్థలు

రాజమండ్రి జైల్లో ప్రస్తుతం 18 గురు డిటెన్యూలున్నారు. వీరికి సరియైన వైద్యసహాయం లేదు. గత [illegible] వారంలో కామ్రేడ్ బల్లూరి సత్యనారాయణ ఒక మిత్రునికి రాసినజాబులో ఇలా ఉంది:

"అకస్మాత్తుగా, ఎప్పుడూలేని మోకాలు కీలో విపరీతమైన బాధవచ్చింది. వాతపుపోటు అని తలుస్తున్నాం. రెండు రోజుల నుండి బాధ భరింప శక్యంగాకుండా హెచ్చిపోయింది. నాకు నిద్రలేదు సరిగదా, పాపం మన కామ్రేడ్స్ కూడా ఎవరూ నిద్రపోకుండా జాగరణం చేశారు. మోకాలు వాచియుంది గునుపుపోటు యెడతెగనిదిగా ఉంది. పగలొకమాదిరిగా ఉంటున్నా, రాత్రిళ్లు వర్ణింప తరంగాని విధంగా పీడిస్తూంది. కాలు వంగదు, వంగితే సాగదు. డాక్టర్లు యేవో కట్లుకడుతున్నారు. లోపలికి మందులిస్తున్నారు. ఇప్పటికింకా గుణం కనపడలేదు. మలమూత్ర విసర్జనకు కూడా బ్లాకు బయటికి పోలేకున్నాను. ఇదీ స్థితి........ రాత్రి పడు వేదన తలుచుకుంటే, భయంకరంగా ఉంది. ఈరాత్రి మెలాగడుస్తుంది? అనేదే ఇప్పటినుంచీ ఆలోచన."

ఇలాగే కామ్రేడ్ కె. టి. కున్హిరామన్ నంబియార్ విపరీతమైన గుండెజబ్బుతో బాధపడుతూన్నట్లు తెలుస్తోంది. మంచంపట్టి కదలలేని స్థితిలోఉన్నాడు. మంచంమీదే మలమూత్రాదుల విసర్జన. మంచి శరీరదారుఢ్యంగల యీ వస్తాదును గుండెజబ్బు యీస్థితికి తీసుకొచ్చింది. నానాటికి దుర్బలుడై, శరీరారోగ్యం కోల్పోతున్నాడు.

ఇతర డిటెన్యూలు కూడా యేదో ఒక వ్యాధివల్ల బాధపడుతున్నట్లు రూఢిగా తెలుస్తోంది. సరియైన వైద్య సహాయమూ లేదు, బయటనుంచి ప్రైవేటు డాక్టర్ల సహాయమూ పనికిరాదు. ఇక వీరు యిలా అవస్థలుపడుతూ ఎన్నాళ్ళు జైలుజీవితం గడపడం?

రాజమండ్రి డిటెన్యూలందరూ ఆగస్టు 1942 కి పూర్వంనుంచీ, అయిదారు సంవత్సరాలుగా, జైలుజీవితం గడుపుతున్నారు. మూడు సంవత్సరాల క్రితమే వీరు యుద్ధంపట్ల తమ సుముఖత్వాన్ని ప్రకటించి యున్నారు. ఈ ఫాసిస్టు వ్యతిరేక యుద్ధంలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించుతామని ప్రభుత్వానికి తెలియజేసియున్నారు. ఐనా ప్రభుత్వం వీరిని మరొక 6 నెలలవరకు డిటెన్యూలుగా బంధించాలని నిర్ణయించడం గర్హణీయం. విడుదల చేయకపోగా, సరియైన వైద్యసహాయమైనా లేనిపరిస్థితుల్లో నిర్బంధించడాన్ని యేమనాలో తెలియడంలేదు. వెంటనే మద్రాసు ప్రభుత్వం వీరి విషయంలో జోక్యం కలిగించుకొని, విడుదల చేయవలసిందని హెచ్చరించుచున్నాం.

8 వ ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ మహాసభ

★

తెనాలిలో జులై 7, 8 తేదీలలో

★

మహాసభాధ్యక్షులు :
పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు
(ఆం॥ రా॥ ట్రేడ్ యూ॥ కౌన్సిల్ కార్యదర్శి)

ప్రారంభకులు :
రావి సత్యనారాయణగారు
(మాజీ మున్సిపల్ చైర్‌మన్, తెనాలి)

జండా ప్రతిష్టాపకులు :
జి. బాలాజీదాసుగారు (రాజమండ్రి)

ప్రజాశక్తి నిధి వసూళ్లు

బెజవాడ తాలూకా

శ్రీయుతులు

కోనేరు వెంకయ్య పటమట		25 0 0
గుళ్ళపల్లిసూర్యనారాయణగొడవర్రు		50 0 0
మన్నే వెంకటరత్నం పణుకూరు		25 0 0
వల్లాల వెంకటరెడ్డి చిలుకులూరివారిగూడెం		10 0 0
గాటి వెంకటరెడ్డి	..	2 0 0
చిలుకూరి హనుమరెడ్డి	..	5 0 0
చిలుకూరి అప్పిరెడ్డి	..	3 0 0
ఏ. హెచ్. లక్ష్మిరెడ్డి	..	2 0 0
బృసునపు జమిలిరెడ్డి	..	1 0 0
వి. హెచ్. రామిరెడ్డి	..	10 0 0
వల్లాల వెంకటరెడ్డి	..	1 0 0
బొటు కోటారెడ్డి	..	5 0 0
బొటు జమలారెడ్డి	..	3 0 0
మారేమండ సుబ్బారావు పుల్లూరు		5 0 0
జవ్వాజి నాగయ్య	..	1 0 0
మంకర తిరుమలయ్య	..	3 0 0
కాంద్ర కృష్ణయ్య	..	3 0 0
దాసర వెంకట్రాయుడు	..	5 0 0
అప్పిడి వెంకటరెడ్డి	..	5 0 0
షేక్ అల్లీసాహెబ్	..	2 0 0
వత్తి సీతారామయ్య కొండుగల్		25 0 0
మురిశెటి బ్రహ్మచారి	..	5 0 0
షేక్ అహమ్మద్	..	1 0 0
పార్థసారధి	..	5 0 0
మంకర వెంకటప్పయ్య	..	2 0 0
మంకర కోటయ్య	..	2 0 0
కొరవటి వెంకటప్పయ్య	..	1 0 0
యోగానందాచార్యులు	..	2 0 0
గాది వెంకయ్య	..	2 0 0
జవ్వాజి రామయ్య	..	5 0 0
షేక్ఖాసింసాహేబ్	..	0 8 0
లక్ష్మిశెట్టి దుర్గయ్య	..	5 0 0
బలూరు కోటయ్య	..	2 0 0
వల్లగుంట కనకయ్య	..	1 0 0
బోరంపల్లి హనుమంతు	..	2 0 0
ఏ. సీతాస్వామి	..	1 0 0
మరిశేల పురుషోత్తం	..	1 0 0
చల్లా కొండయ్య	..	2 0 0
మరిశేల నారాయణ	..	1 0 0
మరిశేల నాగయ్య	..	1 0 0
బండి వెంకటాద్రిమయ్య	..	1 0 0
బండి కోటయ్య	..	1 0 0
బండి రఘునాధం	..	1 0 0
మల్లా గోపాలం	..	1 0 0
ధర్మా నాయకుడు	..	1 0 0
జానా నాయకుడు	..	1 0 0
వర్మా నాయకుడు	..	0 8 0
కె. అమరలింగం	..	0 4 0
మన్నే టుప్పయ్య అనంతారం		5 0 0
బత్తుల వెంకయ్య	..	1 0 0
కూనిశెట్టి రాఘవయ్య	..	1 0 0
కొన్నలగడ్డ అయ్యన్న	..	1 0 0
బందవాధం చిన్నయ్య	..	1 0 0
సూర్యదేవర రామయ్య	..	2 0 0
వమిడి హనుమంతు	..	3 0 0
ఎమిడి జానకమ్మ	..	1 0 0
మన్నేపల్లి అయ్యన్న	..	1 0 0
కోడే వెంకయ్య	..	1 0 0
కామినేని సీతయ్య	..	0 8 0
మండుర్తి వెంకటకృష్ణయ్య	..	1 0 0
హరి సత్యనారాయణ	..	2 0 0
మొవ్వా సోమేశ్వరరావు	..	1 0 0
కోడిపూడి వీరయ్య	..	0 8 0
ముచ్చింతల వరసింహం	..	0 8 0
యం. నారాయణ	..	1 0 0
కొన్నలగడ్డ అప్పయ్య	..	1 0 0
కొన్నలగడ్డ వెంకయ్య	..	1 0 0
ఒక సానుభూతిపరుడు: చంద్రగూడెం		5 0 0
మన్నే వెంకటేశ్వర్లు కోడూరు		5 0 0
మన్నే పిచ్చయ్య	..	5 0 0
గుంటక శేషిరెడ్డి	..	5 0 0
దగ్గుల సుబ్బారెడ్డి	..	25 0 0
పారేపల్లి వెంకటరత్నం	..	15 0 0
రంగు కోటనాద్రి	..	2 0 0
వి. నరసయ్య	..	5 0 0
మాగం తిరుపతయ్య	..	3 0 0
రంగు నాగాచార్యులు	..	5 0 0
సీతా వమిడయ్య	..	25 0 0
వాసా వెంకటస్వామి	..	1 0 0
గుంటక పుల్లారెడ్డి గణపవరం		5 0 0
జి. నరసారెడ్డి	..	100 0 0
జి. నారాయణరెడ్డి	..	100 0 0
గుంటక సుబ్బారెడ్డి	..	50 0 0
వల్లాల సుబ్బారెడ్డి	..	50 0 0
బొమ్మారెడ్డి వెంకటరెడ్డి	..	50 0 0
ముప్పిడి సుబ్బారెడ్డి	..	25 0 0
తుమ్మూరి రామకృష్ణారెడ్డి	..	20 0 0
గుంటక హనుమారెడ్డి	..	10 0 0
కోటేరు సుబ్బారెడ్డి	..	10 0 0
గుంటక వెంకట్రామిరెడ్డి	..	10 0 0
కోటగిరి నారాయణ	..	5 0 0
గుంటక సూర్యనారాయణ	..	5 0 0
ఉమ్మా సుబ్బారెడ్డి	..	5 0 0
మిరియాల వెంకటరత్నం	..	5 0 0
బొల్లారెడ్డి చెన్నారెడ్డి	..	5 0 0
బొమ్మారెడ్డి రాఘవరెడ్డి	..	5 0 0
ఏడువ వెంకటరెడ్డి	..	5 0 0
ముప్పిడి మాధవరెడ్డి	..	10 0 0
గుంటక కోటిరెడ్డి	..	10 0 0
గుంటక చిన వెంకటప్పారెడ్డి	..	5 0 0
గుంటక ధర్మారెడ్డి	..	5 0 0
వల్లాల వెంకటరెడ్డి	..	5 0 0
గంగవల్లి సుబ్బయ్య	..	5 0 0
గుంటక పెద వెంకటప్పారెడ్డి	..	5 0 0
అక్కల పెద వెంకటప్పారెడ్డి	..	5 0 0
గుంటక సుబ్బారెడ్డి	..	5 0 0
గోగులమూడి రామిరెడ్డి	..	5 0 0
గంజి అంజిరెడ్డి	..	5 0 0
బొమ్మారెడ్డి వెంకటరెడ్డి	..	5 0 0
గంగవల్లి జగన్నాధరావు	..	5 0 0
యరమల అమ్మన్నగారు వెల్వడం		20 0 0
ఆర్. వి. రాజా మైలవరం		50 0 0
కాపా కాశీవిశ్వనాధం	..	25 0 0
లావి నాగేశ్వరరావు బోతవరం పెండ్లి సందర్భంలో		87 0 0

గుడివాడ తాలూకా

శ్రీ మద్దుకూరి సత్యనారాయణ వెంట్రప్రగడ	100 0 0
శ్రీమతి యలమంచిలి వరవమ్మ వానపాముల	1 0 0
కానూరి జనార్దనరావు వానపాముల	80 0 0
తుమ్మల గోవర్ధనరావు పెదలింగాల	100 0 0
పెండుర్తి సత్యనారాయణ ..	50 0 0
గుళ్లపల్లి వెంకటరత్నం తురుమద్దాలి	10 0 0
చలసాని వెంకటేశ్వరరావు చిరుచింతల	5 0 0
ఉప్పలపాటి కనకరత్నం పెదపాలపర్రు	40 0 0
త్రిపురనేని నారాయణదాసు వెన్ననపూడి	3 0 0
అట్లూరిసత్యనారాయణ ..	1 0 0
త్రిపురనేని భాస్కరరావు ..	5 0 0
సూరపనేని వెంకటప్పయ్య ..	1 0 0
అట్లూరి వెంకటరత్నం ..	2 0 0
స్వర్ణ రామకోటయ్య ..	1 0 0
కోరిమల్లి పున్నయ్య ..	4 0 0
అప్పుమిల్లి రాఘవయ్య ..	1 0 0
నారాయణ వెంకట్రామయ్య ..	1 0 0
.. రామారావు ..	1 0 0
అట్లూరి బసవయ్య ..	3 0 0
నారాయణ గోపాలరావు ..	2 0 0
నారాయణ కాశీవిశ్వనాధం ..	1 0 0
అట్లూరి శితారామదాసు ..	10 0 0
పర్వతనేని నాగభూషణం ..	1 0 0
కాకరాల చినరామకృష్ణయ్య రామాపురం	5 0 0
.. లక్ష్మినారాయణ ..	10 0 0
.. వెంకటనారాయణ .	3 0 0
కేశనేని వెంకటకృష్ణారాధారావు	2 0 0
వల్లభనేనిబుల్లివీరరాఘవయ్య ..	2 0 0
దాసరి సూర్యనారాయణ ..	2 0 0
కొప్పాక కృష్ణదాసు ..	5 0 0
అక్కినేని శితారామయ్య ..	5 0 0
పాలడుగు హరిపురుషోత్తం ..	4 0 0
కుదరవల్లివీరరాఘవస్వామి ..	3 0 0
పొట్లూరి రామదాసు ..	3 0 0
పెద్దిబోయిన రామకృష్ణయ్య వింజరంపాడు	10 0 0
జాస్తి సుబ్బారావు వానపాముల	50 0 0
వంగపాటి రంగారెడ్డి జనార్దనపురం	400 0 0
అట్లూరి రాజారావు పామపూడి	50 0 0

కైకలూరు తాలూకా

ములగలపల్లి

యార్లగడ్డ నాగేశ్వర్రావు	100 0 0
కోడే సాంబశివరావు ..	180 0 0
తిపిర్నేని రాఘవేంద్రరావు ..	50 0 0

దివి తాలూకా

నాగాయితిప్ప గ్రామంనుండి	75 0 0
వేమూరి దశరధరామయ్య ఘంటసాల	200 0 0
కొల్లి గురు ప్రసాదరావు చల్లపల్లి	50 0 0
వేమూరి వెంకయ్య కుమారుని పెండ్లి సందర్భములో (ఘంటసాలపాలెం)	500 0 0

	రు.	అ.	పై.
కృష్ణాజిల్లా మొత్తం	3099	12	0
క్రిందటి సంచికలో ప్రకటించిన మొత్తం	1453	10	0
మొత్తం	4553	6	0

★

గమనిక

స్థలాభావం వల్ల, దిన పత్రికనిధి వసూళ్లలో రు. 5 కంటె తక్కువ వివరాలను ప్రకటింపజాలము. అట్టి మొత్తాలను గ్రామ వసూళ్లలో చేర్చి పంపగోరెదము. సం.

పోలవరం చేనేత కో-ఆ-సొసైటీ స్వార్థపరుల దుష్ప్రచారం

పోలవరం గ్రామం బందరు తాలూకాలోనిది. చేనేత పారిశ్రామికుల కేంద్రం. యేడాది క్రిందట నూలు కరువువచ్చి, చేమగ్గాలపై జీవించే బీదకుటుంబాలు నానా బాధలు పడ్డారు. నూలువ్యాపారస్తులు దొంగమార్కెటులో నూలును విపరీత ధరలకు అమ్మేవారు. అందుచే సామాన్యులకు నూలు లభ్యమయేది కాదు.

గ్రామంలో చేనేత యువకులైన కమ్యూనిస్టులు నూలు ధరలను కంట్రోలు చేయాలనీ, రేషనింగుప్రకారం ప్రతినూలుమగ్గానికి సప్లయి చేయాలని ఆందోళన చేశారు. రు. 2000 లు షేరుధనం వసూలుచేసి చేనేత పారిశ్రామిక కో-ఆపరేటివ్ సొసైటీని స్థాపించడానికి కృషి చేశారు

ఈ పనివల్ల దొంగవ్యాపారుల చాటుబేరాలు సాగవు. అందుచే వారు సొసైటీ అక్కరలేదని, ఉబ్బుప్రభుత్వంకాజేస్తుందని, దుష్ప్రచారం చేశారు. పులి సుబ్బారాయుడు, యోగానందయ్య అనువారు కాంగ్రెసుబురఖా తగిలించుకొని, వీరికినాయకత్వం వహించారు.

కాని నూలువ్యాపారస్తుల ఆటలు సాగలేదు. చేనేత కోఆపరేటివ్ సొసైటీ 50మంది సభ్యులతో రిజిష్టరయింది. ఇపుడు 80మంది సభ్యులున్నారు. చేమగ్గాలకు నూలు సక్రమంగా అందజేయబడుతూంది. గత ఆరు నెలలలోను సుమారు 85 వేల రూపాయల సరకు సంఘంద్వారా విడుదల అయింది.

వ్యతిరేకులు ఇంతటితో ఆగలేదు. తమను సొసైటీలో చేర్చుకోలేదని ఆరోపణచేస్తూ వీరు కోపరేటివ్ రిజిస్ట్రారుకు అర్జీపెట్టారు. ఈ సమయంలోనే గ్రామంలో ఒక వితంతు బాలికా వివాహం జరిగింది. దానికి కమ్యూనిస్టులు వెళ్ళారు. చేనేతవారిలో ఛాందసులు కొందరు ఈ సంఘసంస్కరణను అమాయకత్వంవల్ల యెదిరించారు దీన్ని అదనుగా తీసికొన్నారు దొంగ వ్యాపారస్తులు. యోగానందయ్య, సుబ్బారాయుడుగార్లు ఛాందసుల సాయంతో సొసైటీని రద్దు చేయించాలని ప్రయత్నం సాగించారు.

మే నెలలో రిజిస్ట్రారుగారు విచారణకు వచ్చారు. మాష్టరు వీవర్లు, వ్యాపారస్తులు వచ్చి తమను సంఘంలో చేర్చుకోలేదని చెప్పుకున్నారు. సంఘాధ్యక్షుడు వారెవరూ షేరు ధనం కట్టలేదని, చేర్చుకోమని అడుగలేదనీ రుజువుచేశాడు. తాము పారిశ్రామికులను సంఘంలో చేర్చుకోడానికి యెల్లపుడూ సిద్ధంగా ఉన్నామనీ, నూలు వ్యాపారస్తుల్ని చేర్చుకోమనీ స్పష్టపరచాడు.

రిజిస్ట్రారుగారు 10 రోజులు గడువిచ్చి అన్ని మగ్గాలవారు చేరవలసిందని నిర్ణయించారు. తప్పుడు అర్జీలు పంపినయోగానందయ్యముఠా ప్రయత్నాలు ఇలా విఫలమయ్యాయి. వారికి కావలసింది స్వంత లాభాలు; సొసైటీలో చేరడంకాదు. అందుచే తాము ఆలోచించుకోవాలంటూ సాకుచెప్పి వెళ్ళిపోయారు; ఇంతవరకు సొసైటీలో చేరలేదు.

పెద్దరాజ్యాల 'వీటో' అధికారం ఎందుకు?

ప్రశ్న:- "శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశంలో పెద్ద రాజ్యాలకు వీటో అధికారం యిచ్చారు. ఒక విషయం గురించి ఐదు పెద్దరాజ్యాలలో దేనికి యిష్టంలేకపోయినా, దానిమీద నిర్ణయం చేయడానికి వీలులేదనడం అన్యాయం కాదా? ప్రజాస్వామిక సూత్రానికి యిది విరుద్ధంగదా? మెజారిటీగావున్న చిన్నరాజ్యాల హక్కులను యీ 'వీటో' అధికారం భగ్నం చేయుటలేదా?"

సమాధానం

అసలు ప్రపంచ భద్రతా సమావేశం ఆశయం ఏమిటి? పాతికేండ్ల కొకసారి ప్రపంచ సంగ్రామం వస్తోంది. లక్షలకొలది ప్రజల ప్రాణాలను బలిగొంటూంది. మానవ నాగరికతే దెబ్బతింటూంది. ఇలాంటి ప్రపంచ యుద్ధాలు రాకుండాచేయాలి. ప్రపంచశాంతిని కాపాడాలి. నేటి భద్రతా సమావేశంయొక్క ఆశయం - ఆదర్శం యిదే.

ఇంతవరకు ఎవరికి అనుమానాలుండవు గదా; వరే, ఇంక అలాంటి ప్రపంచయుద్ధాలు రాకుండా ఆపుచేయగలశక్తి ఎవరికుంది? ప్రపంచశాంతిని ఎవరు కాపాడగలరు?

ఈ యుద్ధంలో లోకవిపత్తునుండి, ఫాసిస్టు ప్రమాదాన్నుంచి ప్రపంచ ప్రజలను కాపాడగలిగిన రాజ్యాలే ప్రపంచ శాంతిని కాపాడగలవు. సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్సులు ఫాసిస్టు దుండగీడులను ఓడించడానికి ఎక్కువ పాటుపడ్డాయి. వీటినే అగ్రరాజ్య పంచకం అంటున్నాము.

ఈ పెద్ద రాజ్యాలు కలిసి వుంటుంటే, మళ్ళీ ప్రపంచయుద్ధం రాకుండా ఆపుచేయగలవు. ప్రపంచ శాంతిని కాపాడగలవు. ఇందులోకూడ ఏమీ సందేహం లేదుగదా!

అందువల్లనే, శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశంలో ప్రపంచ శాంతిని కాపాడటానికి ఐదు పెద్దరాజ్యాల మధ్య ఒడంబడిక, ఏకాభిప్రాయం అవసరమని తీర్మానించబడింది. ప్రపంచ భద్రతా సమావేశంలో ఏదైనా ఒక విషయంపై చర్య తీసికోడానికి ఐదు రాజ్యాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలనే నిబంధన వేయబడింది. ఇందులో తప్పేముంది?

ప్రశ్న:- "అల్లాకాదండి! ఈ ఐదింటిలో ఒక దేశానికి యిష్టంలేకపోతే తక్కిన మెజారిటీ యేమిచేయడానికి హక్కు లేకుండా చేశారు గదా! అది ప్రజాస్వామికసూత్రానికి విరుద్ధంకాదా?"

సమాధానం:- చక్కని ప్రశ్నే వేశారు. సమాధానం పై జవాబులోనే వుంది. ఐనా మళ్ళీ వివరించుతాను.

ఐదు పెద్ద రాజ్యాలలోను మెజారిటీ ఒకవైపు వుంటుందనుకోండి. మైనారిటీ మరోవైపు వుంటుంది. ఒకవిషయంపై చర్యతీసుకోవాలనే తీర్మానం మైజారిటీగా ప్యాసయిందనుకోండి. దానిని ఆచరణలో పెడితే ఏమి జరుగుతుంది? మరొక ప్రపంచ యుద్ధమే గదా! భద్రతా సమావేశం ఆశయమేమిటి? యుద్ధం రాకుండా ఆపుచేయడం; ప్రపంచ శాంతిని కాపాడటంగదా? పెద్ద రాజ్యాలమధ్య ఒడంబడికలేకుండా కార్యాచరణకు పూనుకుంటే యుద్ధం వస్తుంది. అందుచే అలాంటి నిర్ణయాలు చేయరాదని నిబంధనలలో చేర్చారు. ఇది ప్రపంచశాంతిని కాపాడటానికి భద్రతా సమావేశానికి అవసరమైన నిబంధన. అందుకే చేర్చారు.

ఏదైనా చిన్న రాజ్యాలమధ్య తగవు వచ్చిందనుకోండి. పెద్ద రాజ్యాలన్నీ కలిసి వుంటుంటే ఆతగవు ప్రపంచ యుద్ధంగా వృద్ధిచెందకుండా ఆపుచేయ గలుగుతాయి. అలా గాకుండా పెద్ద రాజ్యాలే రెండుపక్షాలుగా చీలితే, ప్రపంచశాంతి భగ్నమవుతుంది. అలాంటపుడు భద్రతా సమావేశ తీర్మానం మెజారిటీతో ప్యాసయినా నిరుపయోగం. పైగా యుద్ధకారణ మవుతుంది. అందుచే అలాంటి విషయాలపై పెద్దరాజ్యాలమధ్య ఒడంబడిక లేనిదే ప్రపంచ వ్యవస్థ ఏ నిర్ణయాలు చేయరాదని, నిబంధన చేర్చబడింది.

ఇలాంటి నిబంధనకు 'వీటో' అధికారమని పేరు పెట్టడం పూర్తిగా అసత్యం. కేవలం దుష్ప్రచారం. మన దేశంలో మనం వైస్రాయి, గవర్నర్ల 'వీటో' అధికారంవల్ల బాధపడుతున్నాం. అందుచే మనకు 'వీటో' అధికారమంటే మంట. భద్రతా సమావేశానికి వ్యతిరేకులు, మరో యుద్ధాన్ని ప్రోత్సహించేవారు పైనిబంధనకు 'వీటో అధికారమని' నామకరణం చేశారు. ఏమంటే నారు "కుక్కను చంపదలిస్తే పిచ్చిదని పేరుపెట్టి మరీ చంపమనే" సూత్రాన్ని అనుసరించుతున్నారు. మన జాతీయ పత్రికలు, దేశభక్తులు, మనకువుండే కడుపుమంటకొలదీ పొరపాటుపడుతున్నారు. రష్యాకూడా 'వీటో' అధికారం కోరింది చూచారా? అని అపోహపడుతున్నారు. ఇవన్నీ కేవలం అపోహలని పైన రుజువు చేశాను. ప్రపంచశాంతిని కాపాడటానికి ఐదు రాజ్యాలమధ్య ఒడంబడిక అత్యవసరమని తేటతెల్లం చేశాను.

ఇంక యిది ప్రజాస్వామిక సూత్రానికి విరుద్ధమనే విషయంచూదాం. ఇపుడుప్రపంచ సమితిలో 50 రాజ్యాలు వున్నాయి. వీటిలో 30 రాజ్యాలు(లాటిన్ రాజ్యాలువగైరా)అమెరికన్‌సామ్రాజ్యవాదుల ఇష్టప్రకారం చేతులెత్తుతాయి. బ్రిటిషు సామ్రాజ్యవాదుల పెత్తనంలో 10 రాజ్యాలకు పైగా ఉన్నాయి. అనగా 30 దేశాలకు పైగా ప్రజారాజ్యాలు కావు. వాటికి స్వతంత్రం లేదు. బ్రిటిషు - అమెరికన్ సామ్రాజ్యవాదుల కనుసైగల ప్రకారం మెలగుతాయి. ఉదాహరణకు భారతదేశం తరపున రామస్వామి మొదలియార్ వెళ్లాడు. అతడు భారత ప్రజా ప్రతినిధి కాడు. బ్రిటిషు ప్రభుత్వపు ఏజెంటు; చర్చిల్ చెప్పినట్లు చేతులెత్తుతాడు.

ఇలాంటి సభలో మెజారిటీ ప్రకారం నిర్ణయాలు చేయడమంటే ఏమిటి? అది ప్రజాస్వామిక సూత్రమా? సామ్రాజ్యవాదుల దగాలో పడటమా? పాఠకులే ఆలోచించండి?

భారత ప్రజలం స్వాతంత్ర్యం కోరుతున్నాం. స్వాతంత్ర్యం మన జన్మహక్కు. ప్రతి ప్రజాస్వామికవాది దీనిని అంగీకరించాలి. దీనిని సామ్రాజ్యవాదుల ఏజెంట్లువున్న సభలో ఓటింగుకు పెట్టి, మెజారిటీ నిరాకరించిందంటే మనమేమంటాము? అది సామ్రాజ్యవాదుల దగా, మోసం, అంటాము. మెజారిటీతో ఓడిపోయిందని, ప్రజాస్వామిక నిర్ణయమని ఒప్పుకోము. భారత ప్రజల స్వాతంత్ర్య హక్కు ప్రజాస్వామికహక్కు అంటాము. దానిని వ్యతిరేకించడం, ఓడించడం, సామ్రాజ్యవాదుల కుట్ర, నిరంకుశత్వం అంటాము. అలాగే నేటి ప్రపంచభద్రతా సమావేశం లాంటి దానిలో మెజారిటీ నిర్ణయమైనంత మాత్రాన ప్రజాస్వామిక నిర్ణయం కాజాలదు. పైగా అలాంటినిర్ణయంలో సామ్రాజ్యవాదులకుట్ర దాగివుంటుంది. అందుచేతనే భద్రతా సమావేశం ఏదైనా చర్యతీసికోడానికి ఐదు పెద్ద రాజ్యాలమధ్య ఒడంబడిక కుదరాలని సోవియట్ పట్టుబట్టింది.

అయితే యిలాంటి ప్రపంచ వ్యవస్థవల్ల లాభమేముంది? అనేసందేహం కలుగవచ్చు. పైన చెప్పినట్లుగా ప్రపంచ శాంతిని కాపాడటానికి ఒక సాధనంగా ఇది ఉపయోగపడుతుంది. పీడితప్రజలు, తమ దేశాల కష్టాలను వెల్లడిచేయడానికి వేదికగా ఉపయోగపడుతుంది. సోవియట్‌లాంటి [illegible] ప్రతినిధులు వచ్చినచోట ఏమూల [illegible] జరుగుతున్నా, ఈ వేదికనుండి [illegible] వెల్లడించగలుగుతారు. మొలటోవ్ [illegible] దేశ స్వాతంత్ర్యం గురించి [illegible] గదా! సంహౌ సంఘాన్ని [illegible] ప్రపంచ కార్మికమహాసభ కోరిక [illegible] వసరాదుగదా! అలాగే ఇకముందు [illegible] జరుగుతుంది.

ఐతే పీడితప్రజల విముక్తి, దాని [illegible] స్వాతంత్ర్యం ఆయా ప్రజల చేతుల్లో [illegible] వారు ఐకమత్యంతో చేసేకృషి [illegible] ప్రజాప్రభుత్వాల అండవుంటుంది. అం[illegible] ఇతరులెవరూ మనకు స్వాతంత్ర్యం ప్ర[illegible]చరు. మన ఐక్యతా బలంవల్లనే [illegible] సాధించాలి. మన కోర్కె న్యాయమై[illegible] ప్రపంచ ప్రజలు సమర్థించుతారు.


— మద్దుకూరి చంద్రశేఖరరావు

మనల్ని విడిచిపోయిన



ముట్నూరి కృష్ణారావుగారు

జాతీయైక్యతకు చైనా కమ్యూనిస్టుల కార్యక్రమం



చైనా కమ్యూనిస్టుపార్టీ ఏడవ మహాసభలో మాసిటన్గ్ ఉద్బోధ

మొన్న ఏప్రిల్‌మాసంలో చైనా కమ్యూనిస్టుపార్టీ ఏడవమహాసభ జరిగింది. చైనా కమ్యూనిస్టుపార్టీ జననం 1921 లో. 1921, 22, 23, 25, 27, 28 సంవత్సరాలలో వరుసగా ఆరుమహాసభలు జరిగాయి. తిరిగి 17 ఏళ్ళకు యీ సమావేశం. విప్లవ భావపూరితులైన ఏ కొద్దిమంది విద్యాధికుల కూటమిగానో ప్రారంభమయిన చైనా కమ్యూనిస్టుపార్టీ నేడు 12 లక్షల సభ్యత్వానికి పెరిగింది. చైనా జాతీయ రంగంలో ఒక మహత్తర శక్తిగా పరిపక్వమయింది. జపానును ప్రతిఘటించి, విరామం లేకుండా పోరాటం సాగించి, 3,53,000 చదరపుమైళ్ళ ప్రదేశాన్ని, 9 కోట్ల 50 లక్షల ప్రజల్ని విముక్తిచేసింది. ఈ స్వాతంత్ర్య పోరాటంలో ఇప్పటికి 9 లక్షల సేనను, 22 లక్షల వలంటీరు రిజర్వును నిర్మించింది.

ఈ మహోద్యమానికి నాయకత్వం వహిస్తూన్న 752 మంది యోధులు ఏడవ మహాసభకు ప్రతినిధులుగ వచ్చారు. రేపో, మాపో జపానుపై పెద్దఎత్తున ఎదురుదాడి సాగనుంది. ఇటుచూస్తే కొమింటాంగుపార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానం జపాను కుయుక్తులకు మద్దతుగా ఉంది. ఈ విధానాన్నరికట్టి, అంతిమ పోరాటానికి యావత్తు చైనాను సంఘటిత పరచవలసిన సమస్య వీరి నెదుర్కొంది.

కమ్యూనిస్టుపార్టీని, చైనా దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను గురించి కామ్రేడ్ మా వి టంగ్ రిపోర్టు చదివారు. దాని సారాంశ మీ దిగువను ఇస్తున్నాం :

ప్రజాస్వామ్య సంస్కరణలను కొనసాగించి, దేశంలోవిప్రస్తుతవిషమపరిస్థితులను తొలగించి, జాతీయశక్తుల నన్నిటిని సంఘటిత పరచి, మిత్రమండలితో భుజంభుజం కలిపి, జపాను దురాక్రమణదారులను హతమార్చి, చైనాకు సంపూర్ణ స్వాతంత్ర్యం చేకూర్చడం కోసం అన్నిపక్షాలవారు,ఏపార్టీకి చెందని ప్రతినిధులు కలిసి ఉన్న తాత్కాలిక ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడమే ఈనాడు చైనా ప్రజల ప్రధాన వాంఛ.

ఇంకా ముఖ్యమైన విషయం ఏమంటే, ఈ యుద్ధకాలంలో మాత్రమేకాక, తదనంతరం కూడా ఇలాంటి సంయుక్త ప్రభుత్వమే ఉండాలని చైనా ప్రజల కోరిక. ఆ ప్రభుత్వ వర్గాన్ని స్థాపించడంకోసం, యుద్ధానంతరం ప్రజాస్వామికసూత్రాల ననుసరించి 'కాంస్టిట్యుయన్ట్ అసెంబ్లీ'ని సమావేశపరచాలి. అలా ఏర్పడినసంయుక్త మంత్రివర్గం, అన్నిపార్టీల ఆమోదంమీద ఒక కొత్త ప్రజాస్వామిక కార్యక్రమాన్ననుసరించి పనిచేయాలి.

అంతర్యుద్ధానికి దారి

ఇప్పటియుద్ధకాలంలో ఇలాంటి సంయుక్త మంత్రివర్గం ఏర్పడడం ఎంతో అవసరం. ఇప్పుడున్న ప్రభుత్వం కొమింటాంగుపార్టీలోని ప్రజా వ్యతిరేక ముఠాయొక్క నియంతృత్వమే. దీన్ని వెంటనే తొలగించి, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పకపోతే, విజయసాధనకు కొమింటాంగు పాలిత ప్రదేశాల్లో ప్రజల్ని, సేనల్ని, సంఘటిత పరచడం సాగదు. మిత్రమండలికి చేయూతనివ్వడం అసంభవం - దేశంలో అంతర్యుద్ధం పడగలెత్తక తప్పదు.

నిజానికి కొమింటాంగు పాలకవర్గం అప్పుడే ఈ అంతర్యుద్ధానికి సన్నాహాలన్నీ చేస్తూంది. కొన్ని ప్రాంతాలనుండి మిత్రసేనలు జపానువారిని తరిమివేయగానే అంతర్యుద్ధం ప్రారంభించాలని చూస్తూంది. గ్రీసులో జనరల్ స్కోబీ సాగించిన రాక్షసకృత్యాలను చైనాలో మిత్రసేనాధిపతులు సాగిస్తారని వీరు ఆశిస్తున్నారు.

'కాంస్టిట్యుయన్ట్ అసెంబ్లీ'ని సమావేశ పరుస్తామని ఇప్పుడు కొందరు కొమింటాంగు అధికారులు బాకాలూదుతున్నారు. ఇదంతా ప్రజాస్వామిక శక్తుల్ని హేళన చేయడానికి ఆడుతున్న నాటకమే. ఎందువల్లనంటే - 'కాంస్టిట్యుయన్ట్ అసెంబ్లీ' అన్న పేరుతో తమ తొత్తుల్ని కొంతమందిని సమావేశపరచి, తాము సాగిస్తున్న నిరంకుశత్వానికి 'నూతన రాజ్యాంగవిధానమ'నే కొత్త ముసుగు తొడగాలని వీరి పన్నాగం.

హెచ్చరిక

ఈపంథా కొమింటాంగు పాలక వర్గాన్ని అధోగతికి తీసుకపోకతప్పదు. ఈ మార్గాన్ని విడిచిపెట్టి, ప్రజాస్వామిక సంస్కరణలను కొనసాగించడానికి మనస్ఫూర్తిగా అంగీకరించినట్లయితే, తిరిగి వారితో సమాలోచనలు సాగించడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగాఉంది. స్వాతంత్ర్య సమరాన్ని తుదివరకు కొనసాగించడం, సర్వపక్ష సమైక్యత, ప్రజాస్వామ్య స్థాపన - ఈసూత్రాలను ప్రాతిపదికగా తీసుకోడానికి ఒప్పుకుంటేనే, ఈ సమాలోచనలు సాగగలవు. ప్రజా స్వామిక సంయుక్త ప్రభుత్వ స్థాపనకోసం విముక్తి పొందిన ప్రాంతాల ప్రజలీ దిగువ కార్యక్రమాన్ని కొనసాగించాలి :

విముక్తి పొందిన ప్రాంతాల ప్రతినిధులను ఎనాన్‌లో వీలయినంత త్వరలో సమావేశపర్చాలి. ఆప్రాంతాల్లోని కార్యక్రమాన్ని సమన్వయ పరచడంగురించీ; కొమింటాంగు పార్టీ అధికారం క్రిందనున్న ప్రాంతాల్లోని జపాను వ్యతిరేక, ప్రజా ఉద్యమాలను, జపాను ఆక్రమిత ప్రదేశాల్లోని రహస్య ఉద్యమాలనూ బలపరచడం గురించీ, యావత్తు చైనాజాతినీ సమైక్యపరచి, సంయుక్త ప్రభుత్వ స్థాపనకుచేయవలసిన ప్రయత్నాలనుగురించీ ఈప్రతినిధుల సమావేశంలో చర్చించాలి.

రెండు మార్గాలు

ఈనాడు చైనా రాజకీయ రంగాన్ని పరిశీలిస్తే, రెండు పరస్పర విభిన్న పోకడలు కనపడుతున్నాయి. ప్రజల్ని పీడించుకుంటూ కొమింటాంగు ప్రభుత్వం అనుసరిస్తున్న పంథా ఒకటి - చైతన్యవంతులైన ప్రజలు విజయసాధనకు అనుసరిస్తున్న ప్రజాయుద్ధపంథా రెండవది.

గెరిల్లాదళాలు విముక్తి పరచిన ప్రాంతాల్లోని పరిస్థితులను, కొమింటాంగుపార్టీ చేతి కిందవున్న ప్రాంతాలతో పోలుస్తే ఈ రెండు పోకడల తారతమ్యం విశదమవుతుంది. విముక్తి పొందిన ప్రాంతమంతటా జపాను వ్యతిరేక ప్రజాఉద్యమ నిర్మాణాలన్నీ అమలు జరుగుతున్నాయి. ఆయాప్రాంతాల్లోని కమ్యూనిస్టులు, ఇతర పార్టీలుకలిసి పరస్పర సహకారంతో ఎన్నికలద్వారా ప్రజాప్రభుత్వాలను స్థాపించు కుంటున్నారు. ఈ ప్రభుత్వాలు అక్కడి ప్రజల నంతరిని స్వాతంత్ర్య పోరాటానికి సమీకరించ గలుగుతున్నాయి. ప్రజాస్వామిక పద్ధతులపై చైనాను పునర్నిర్మించడంలో, విముక్తిపొందిన ఈప్రదేశాలుచక్కని ఆదర్శం చూపుతున్నాయి. అంతేకాదు — జపానుని జయప్రదంగా ప్రతిఘటించడానికి తగిన సహకారం కూడా మిత్రరాజ్యాలకు ఇక్కడినుంచే లభిస్తూంది. ఈ ప్రాంతాల్లో నిర్మింపబడినప్రజాసైన్యాలే ఈనాడు జపాన్ని ఎదుర్కోవడంలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నాయి. ఆధునిక యుద్ధపరికరాలు వస్తేను అయితే, ఈ ప్రజాసైన్యాలు జపాను సేనల్ని రూపుమాపగలవు.

కొమింటాంగు చేతికిందున్న ప్రదేశాల్లో చూడండి. అక్కడి ప్రభుత్వం అనుసరిస్తున్నది ప్రజావ్యతిరేక విధానం. తత్ఫలితంగా మిలిటరీ రంగంలో వరుసగా అపజయాలు; ఆర్థికంగా ప్రతిష్టంభన. ప్రజల జీవితం దుర్భరమై పోతూంది. ఆందోళన మితిమీరిపోతూంది. అక్కడక్కడ తిరుగుబాట్లు కూడా జరిగాయి. కొమింటాంగు సేనలు సగానికిపైగా తరిగిపోయాయి.

కొమింటాంగు ఏజెంట్లు

ఇక మిలిటరీ పరిస్థితులుచూదాం. 1939 నుంచి జపానువారిదృష్టి ఈ విముక్తిపొందిన ప్రదేశాలమీదే నిలిచివుంది. 1943 లో చైనాలోని జపాను సేనల్లో నూరింట 64 పాళ్లున్నూ, జపాను చేతిలోవున్న చైనా సేనల్లో నూరింట 95 పాళ్లున్నూ, ఈ ప్రాంతాల ప్రజాసైన్యాల దాడులకు గురి అవుతూవచ్చాయి.

ఈనాటికికూడా విముక్తిపొందినప్రాంతాలు నూరింట 56 వంతులు జపాను సేనల్ని, నూరింట 95 వంతులు జపానువారి చైనా సేనల్ని ప్రతిఘటిస్తూనే ఉన్నాయి.

జపాను చేతికిందఉన్న 8 లక్షల చైనా సేనలో అధికభాగం ఇదివరకు కొమింటాంగు సేనలోని పటాలాలే. ఇవి వాటి ఉద్యోగులతో సహా జపానుపక్షం చేరిపోయాయి. కొమింటాంగు పార్టీలోని అభివృద్ధి నిరోధకులు ఈ సేనలకు అన్నివిధాల మద్దతునిస్తున్నారు. విముక్తి పొందిన ప్రాంతాలను జపానువారితో కలిసి తిరిగి అణచివేస్తాయనే ఆశతో ఈ దేశద్రోహకర సేనల్ని బలపరుస్తున్నారు. ఇంతే కాకుండా, ఈ అభివృద్ధి నిరోధకులు కమ్యూనిస్టు ప్రదేశాలచుట్టూ, 7,97,000 చైనా సేనని కావలా పెట్టారు. ఇప్పటికీ ఈసేన అలాగే ఉంది.

వార్తా ప్రచురణపై కొమింటాంగు ప్రభుత్వం అమలు జరుపుతూన్న నిర్బంధ విధానం వల్ల ఈ తీవ్రపరిస్థితులు చైనా వారికిగాని, విదేశీయులకుగాని తెలియడంలేదు. యూగో

మాసిటన్గ్ ఉద్బోధ

స్లావియాలో మిహైలోవిచ్‌లాంటి దేశద్రోహులు చైనాలో చాలమంది ఉన్నారన్న సంగతి మాత్రమే పైకి పొక్కింది.

ఈరెండు మార్గాల వివరణ ఇది - ఇక వీటి ఫలితాలు - ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా, రుల సహాయం అపగింపబైనా లేకపోయినా, విముక్తిపొందిన ప్రాంతాల్లోలాగ స్వాతంత్ర్య సమరం సాగించి, అంతిమ విజయం సాధించడం ఒక మార్గం. విదేశ ఆయుధ సప్లయి ఎంతఉన్నా, కొమింటాంగు ప్రాంతాల్లోలాగ, అంతా అవకతవకచేసి, పూర్తిపరాజయం పొందడం రెండవ మార్గం.

జపాన్ని ఓడించడానికి -

జపాను దురాక్రమణదారుల్ని పూర్తిగ హతమార్చడం చైనా శాంతిభద్రతలకు అత్యవసరం. మధ్యలో రాజీపడడంఅంటూ జరుగ కూడదు. జపానుతో లాలూచీ పడడానికి కొమింటాంగు పార్టీలో కొందరు కుట్రలు సాగిస్తున్నారు. వీటిని అరికట్టి, జపాను ఫాసిస్టుల్ని పూర్తిగా నాశనంచేయాలని చైనా ప్రజలు ఏకకంఠంతో కోరాలి.

'ఎనిమిదవ రూట్' సేనని, 'కొత్త నాలుగవ' సేనని (కమ్యూనిస్టు సేనలు), ఇతర ప్రజాసైన్యాలను చైనా ప్రజలు బలపరచుకోవాలి. అంతేకాదు, జపాను కిరాతకులు అడుగుపెట్టినచోటల్లా సాయుధ ప్రజా సేనల్ని నిర్మించాలి. ఇవి మిత్రరాజ్యాలతో భుజం భుజం కలపడానికి సిద్ధంగా ఉండాలి. వీటిని అరికట్టడానికి ఎవరయినా అభివృద్ధినిరోధకులు ప్రయత్నిస్తే, మాటలతో బుద్ధి తెచ్చుకోనప్పుడు తగిన విధంగా బుద్ధిచెప్పాలి.

ఈనాడు చైనా ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో జపాను ఫాసిస్టుల్ని ఎదుర్కోవడమే ప్రధానాంశం. కాని, కొమింటాంగు ప్రభుత్వ విధానం చైనా ప్రజలకొక గుదిబండలాగా ఉంది. విముక్తిపొందిన ప్రాంతాలలో ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందారు. ఇతర ప్రాంతాలవారు కూడా ఈ స్వాతంత్ర్యాన్ని పొందగల శక్తివంతులు. ఈవిధంగా చైనా ప్రజలు ఎంతగా స్వాతంత్ర్యం పొందుతారో - అంతగా ప్రజాస్వామిక హక్కులు బలపడుతాయి; ప్రజాస్వామిక సంయుక్త ప్రభుత్వ వర్గాన్ని అంత త్వరగా సాధించవచ్చు.

ఈనాడు చైనాఛిన్నాభిన్నమై ఉంది. దీని స్థానంలో ఐక్య చైనాను నిర్మించాలి. ఈ నిర్మాణం ప్రజాస్వామిక సూత్రాలననుసరించి ప్రజలు సాధించినదిగా ఉండాలి. స్వాతంత్ర్యంకోసం, సంయుక్త ప్రభుత్వవర్గంకోసం, ప్రజలీనాడు సాగిస్తున్నఉద్యమం ఈ ఐక్యతను సాధించగలదు.

ప్రజలకు అండగా నిలచే సైన్యం లేకపోతే, సంయుక్త ప్రభుత్వవర్గం ఏర్పడజాలదు. 'ఎనిమిదవరూట్ సేన,' 'నూతన నాలుగవసేన' ప్రజాసైన్యాలు. కొమింటాంగు సేవలో అధికభాగం ప్రజాకంటక సైన్యం. నూతన ప్రజాస్వామిక సంయుక్త ప్రభుత్వ వర్గం ఏర్పడగానే విముక్తిపొందిన ప్రాంతాల్లోని సేనలనన్నిటిని దానికి వప్పగించేస్తాము. కాని, కొమింటాంగు సేనల్నికూడా ఇలాగే వప్పగించేయాలి.

నూతన ప్రజాస్వామిక వ్యవస్థలో కమ్యూనిస్టుపార్టీ వ్యక్తిగత పెట్టుబడిదారీ విధానాన్ని, వ్యక్తిగత ఆస్తిని ఆమోదిస్తుంది. కాని ఈ విధానం, "భూమిని దున్నేవాడు ఆ భూమికి హక్కుదారుడై ఉండాలి." అన్న డాక్టర్ సన్‌యట్‌సేన్ సూత్రాన్ననుసరించి సాగాలి.

నూతన జీవనం

విముక్తిపొందిన ప్రాంతాల్లో భూమి శిస్తుల్ని, వ్యవసాయ ఋణాలపై వడ్డీని, తగ్గించాం. దీనివల్ల భూస్వాములు, రైతులు చక్కని సామరస్యంతో ఒకరికొకరు చేదోడువాదోడుగా నిలచి స్వాతంత్ర్య సమరం సాగించగలుగుతున్నారు. ప్రత్యేకమైన ఆటంకాలేమీ లేకపోతే, యుద్ధానంతరం కూడా ఈ పద్ధతినే అనుసరిస్తాం. దేశమంతటా దీన్ని అమలుజరుప ప్రయత్నిస్తాము. ఆపైని 'భూమిదున్నేవాడే భూమికి హక్కుదారుడ'నేసూత్రాన్ని అమలుజరిపే పద్ధతుల నాలోచిస్తాము.

విముక్తి పొందిన ప్రాంతమంతటా పరస్పర సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. వీటినింకా విరివిగా వ్యాపింపచేయాలి.

ఇక పరిశ్రమలవిషయం. నూతన ప్రజాస్వామిక చైనాలో కార్మికుల హక్కులు జాగ్రత్తగా రక్షింపబడతాయి. పరిశ్రమల యజమానులకు న్యాయమైన లాభాలు గ్యారంటీ చేయబడతాయి.

విద్య, సంస్కృతి విషయమాలోచిద్దాం. ప్రజాభ్యుదయం కోసం పాటుపడుతూ - ఎంతో మేలుచేకూర్చిన మేధావులను మనం గౌరవించాలి. దేశంలో అవిద్యను నిర్మూలించాలి. ప్రజారోగ్య పద్ధతుల్ని ప్రచారం చేయాలి. ప్రాచీన చైనా సంస్కృతిని, విదేశ సంస్కృతిని విమర్శనాదృష్టితో పరిశీలించి, జీర్ణం చేసుకోవాలి.

మైనారిటీ జాతులు స్వాతంత్ర్యంపొందడానికి తోడ్పడాలి. వారు రాజకీయంగా ఆర్థికంగా, వైజ్ఞానికంగా అభివృద్ధి పొందేలా చూడాలి.

మతవిషయంలో, విముక్తిపొందినప్రాంతాలన్నిటిలోను అన్నిమతాలకు స్వేచ్ఛ ఉంది. ఏమతం వారయినాసరే, ప్రభుత్వ చట్టాలను పాటిస్తే, వారికి రక్షణ ఉంటుంది.

ఇతరదేశాలతో సంబంధాలు

ఇతర దేశాలతో రాజకీయ సంబంధాలను దృఢపరుచుకోవడమే కమ్యూనిస్టుపార్టీ ముఖ్య సూత్రం. జపానుహంతకుల్ని దునుమాడాలి-ప్రపంచ శాంతిని సంరక్షించాలి-వివిధదేశాలు సరిసమాన హోదాను పాటిస్తూ, ఒకరి స్వాతంత్ర్యాన్నొకరు మన్నించాలి - జాతుల మధ్య భ్రాతృభావం పెంపొందాలి—ఈప్రధాన సూత్రాలను దృష్టిలోపెట్టుకొని యుద్ధ సమస్యలను, యుద్ధానంతర సమస్యలను పరిష్కరించుకోవాలని కమ్యూనిస్టుపార్టీవాంఛిస్తూంది.

అట్లాంటిక్ ఛార్టరుని, మాస్కో, కైరో, టెహరాన్ తీర్మానాలను ఆమోదిస్తున్నాం. క్రిమియా నిర్ణయాలతో ఏకీభవిస్తున్నాం. శాన్‌ఫ్రాన్‌సిస్కోసమావేశానికిమన (కమ్యూనిస్టు) ప్రతినిధిని కూడా పంపాము. క్రిమియా విధానంలాంటిదాన్నే ప్రాచ్యదేశాలు, చైనా, విషయంలోకూడా అమలుజరపాలని కోరుతున్నాం.

— జపాను దురాక్రమణదారుల్ని హతమార్చాలి; జపాను ఫాసిజాన్ని సమూలంగా నాశనం చేయాలి.

— చైనాలో ఫాసిస్టు పోకడల్ని, జాడయినా మిగలకుండా తుడిచివేయాలి.

— చైనాలో ఆంతరంగిక శాంతిని నెలకొల్పాలి; అంతర్యుద్ధ కారణాలను తొలగించాలి.

— కొమింటాంగునియంతృత్వాన్ని తొలగించి, ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి.

సోవియట్‌తో సంబంధం

కొమింటాంగు ప్రభుత్వం సోవియట్‌పట్ల శత్రుభావాన్ని వదలుకొని, స్నేహ సంబంధాన్ని పెంపొందించుకోవాలి. చైనాకు సోవియట్ మొదటినుంచీ చేస్తూన్న సహాయానికి కృతజ్ఞులం.

సోవియట్ జోక్యం కలిగించుకోనిదే, పసిఫిక్ సమస్య శాశ్వతంగా పరిష్కారం కాజాలదు.

బ్రిటన్-అమెరికాలు

బ్రిటన్, అమెరికాలు జపానుకు బుద్ధి చెబుతున్నందుకు ధన్యవాదాలు. మనకు చేసిన సహాయానికి కృతజ్ఞులం. కాని, చైనా ప్రజాబాహుళ్యంయొక్క భావాలను జాగ్రత్తగా గమనించాలని బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలకోరుతున్నాము.ప్రజావాంఛలకుభిన్నంగా పోయే రాజనీతిని అనుసరించి, చైనా ప్రజల స్నేహాన్ని పోగొట్టుకోవద్దని వారిని హెచ్చరిస్తున్నాను. చైనాలోని అభివృద్ధి నిరోధకులకు మద్దతు నివ్వడమంటే, ఘోరమైన అపరాధం చేయడమన్నమాటే.

చైనాయొక్క పరిసమానహోదా నంగీకరిస్తూవివిధప్రభుత్వాలుఒడంబడికలు కుదుర్చుకున్నందుకు సంతోషం. కాని, నిజమైన సరిసమానహోదా ఇతరులు ఇవ్వడంవల్ల రాదు. బలమైన స్వతంత్ర, ప్రజాస్వామిక చైనాను నిర్మించుకోడానికి చైనా ప్రజలు చేసే కృషి ఫలితంగానే ఈ గౌరవం చేకూరుతుంది. ప్రస్తుతం కొమింటాంగు ప్రభుత్వం అనుసరిస్తున్న పంథావల్ల మనకిది లభించదు.

భారత స్వాతంత్ర్యం

జపాన్ని ఓడించిన తరువాత జపానులోని ప్రజాస్వామిక శక్తులకు చేయూతనిచ్చి, నూతన ప్రజాస్వామిక జపాన్ని నిర్మించుకొనేలా చేయాలి. ఇది జరక్కపోతే, పసిఫిక్‌లో శాంతి సుస్థిరం కాజాలదు.

క్రిమియా నిర్ణయాన్ననుసరించి కొరియాకు స్వాతంత్ర్యం చేకూర్చడానికి చైనా ప్రజలు కృషిచేయాలి.

ఫిలిప్పైన్ దీవులకు అమెరికా స్వాతంత్ర్యం ఇచ్చింది. అలాగే బ్రిటన్‌కూడా ఇండియాకు స్వాతంత్ర్యం ఇస్తుందని ఆశిస్తున్నాము. స్వతంత్ర ప్రజాస్వామిక భారతదేశం భారతప్రజలకే కాకుండా ప్రపంచశాంతికికూడా ఎంతో అవసరం.

విముక్తి పొందిన యూరప్‌దేశాల్లో క్రిమియా నిర్ణయాలను అమలు జరిపినట్లే బర్మా, మలయా, డచ్చి ఈస్టుఇండీస్, ఇండో చైనాల్లో కూడా యుద్ధానంతరం స్వతంత్రప్రజాస్వామిక రాజ్యాంగాల ను ప్రజలు నిర్మించుకోడంలో తోడ్పడాలి.

— 'పీపుల్స్‌వార్' నుండి

రాజోలు సభలు

రాజవోలు రేపల్లె తాలూకాలో 170 చేనేత మగ్గాలతో ఉన్న గ్రామం. ఇచ్చటి నేతవారు 'వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీని' ఏర్పరచుకోవాలని ప్రగడకోటయ్య సహాయం కోరినారు. కాని ఫలితం లేకపోయింది. భట్టిప్రోలు సభలో ప్రగడ కోటయ్య ఉపన్యసిస్తుండగా రాజవోలు పారిశ్రామికుడు మా సొసైటీ విషయంలో మీరు ఎందుకు సహాయం చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర సంఘ దృష్టిలో రాజవోలు సొసైటీ ఒక అణువు మాత్రం పొమ్మన్నారు. ప్రగడ కోటయ్య. దీనితో రాజవోలు పారిశ్రామికులలో అసంతృప్తి పెరిగింది.

తరువాత కమ్యూనిస్టుపార్టీ సహాయంతో కో-ఆపరేటివు సొసైటీని రిజిస్టరు చేయించుకొన్నారు; చక్కగా నడుపుకుంటున్నారు. గ్రామ తిరుణాలలో రైతుయువకుల సహాయం కూడ తీసికొని చేనేత పారిశ్రామిక యువకులు యాత్రికులకు తోడ్పడినారు. ఇండ్లు, గడ్డివాములు తగులబడుతుంటే డబ్బు పోగు చేసి, కడవలుకొని, మంటలను ఆర్పినారు. ఇంతేకాకుండా రైతు సోదరులకు ఎరువులు, బండిపట్టాలు, సారరేకులు వగైరాలు ఇప్పించి తోడ్పడుకున్నారు.

ఈవిధంగా రాజవోలుగ్రామం ప్రజా ఐక్యతతో దైనందిన సమస్యలను పరిష్కరించుకుంటూ,కమ్యూనిస్టుపార్టీకి అండగా వుండడం ప్రగడకోటయ్యకు కన్నుకుట్టింది. ఎలాగైనా గ్రామములోచీలికలుతీసికొనిరావాలని యత్నించాడు. పరిసర గ్రామాలలోవున్న తన ముఠా వారిని, గూడవల్లి రౌడీలను తీసికొనివచ్చాడు. ఈనెల 19 వ తేదీన మొదటిమారు బహిరంగ సభ ఏర్పాటుచేశారు. కమ్యూనిస్టులకు యీ సభలో బుద్ధి చెప్పుతామని [illegible] గ్రామ పారిశ్రామిక పెద్దలు, కమ్యూనిస్టుల సహాయంతో మేము సమస్యలు [illegible]రించుకొంటున్నామనీ, వారిని నిం[illegible] మేము ఇష్టపడమనీ, అనవసరం[illegible] గ్రామంలో తగవులు తీసికొని రా[illegible]నారు. అయినా వినక కోటయ్య [illegible] కమ్యూనిస్టులను నిందించడం మొ[illegible]నారు. ప్రజాశక్తిలోని ఒక వ్యాస[illegible] చదివి వ్యతిరేక అర్థం చెప్పినారు. [illegible] విస్టులు, ప్రజలు ఆ వ్యాసం పూర్తిగా [illegible] వినిపించమన్నారు. కోటయ్య అ[illegible] నిరాకరించారు. ఈ అంశంమీద [illegible] గట్టిగా అడిగేటప్పటికి కోటయ్య తనస[illegible] సభ విడచి వెళ్ళిపోయారు. అధ్య[illegible] ప్రజల కోరిక ననుసరించి కామ్రేడ్ [illegible] కుటుంబరావు, దొంతు నాగయ్యలు [illegible] ఉద్యమంలో ప్రగడ కోటయ్య ఏలా చీ[illegible] తెస్తున్నాడో ఉపన్యసించారు.

అంతటితో పూరుకొనక, కోటయ్య [illegible] 23వ తేదీన మరల రాజవోలులోసభ జ[illegible]మనీ, కమ్యూనిస్టులకు ఆసభలో బుద్ధిచెప్[illegible]మనీ కరపత్రాలు పంచిపెట్టినారు. గూడవల్లి [illegible] వెంగమ్మ నాటకం ఆడించడానికి ముఖ్య[illegible] మన్నె జగపతిరావు, కాపూరి అప్పయ్య వ[illegible]రాల సహాయంతో రెండు వందలమంది గూండాలను కోటయ్య తీసికొని వచ్చారు. మరల సభలో కమ్యూనిస్టు వ్యతిరేక [illegible] న్యాసం ప్రారంభించారు. ఇలా [illegible] సహించమని కమ్యూనిస్టులన్నారు. గూడవల్లి రౌడీలు కమ్యూనిస్టులపైకి లేచారు. ప్రజలు, కమ్యూనిస్టులు (మిగతా 10వ పేజీ)

ప్లేగు నివారణకు మదనపల్లె కమ్యూనిస్టుల కృషి

ముప్పైమూడేండ్ల తర్వాత, ఫిబ్రవరి మొదటివారంలో మదనపల్లెకు ప్లేగువచ్చింది. అకస్మాత్తుగా వలుగురు చనిపోయారు. వెంటనే పరిసరప్రాంతం ఖాళీ చేయించి, సైనోగ్యాస్ కొట్టడం, సూదిమందు లివ్వడం, జరిగియుంటే యింతవరకు, వచ్చేదికాదు. ఖాళీ చేయాలని ఆరోగ్యశాఖవారు. అనవసరమని రివిన్యూశాఖవారు. అసలు ప్లేగ్ కాదు అని ప్రజలు; ఈ సంధిగ్దావస్థలో నెల గడచింది. ఆరోగ్యశాఖవారిలోనే జిల్లాహెల్తు ఆఫీసరు ఒక రకంగాను. అసిస్టెంటు డైరెక్టరు మరో రకంగాను చెప్పడంవల్ల, నిశ్చితమైన నిర్ణయానికి మేముకూడారాలేకపోయాం. అదీగాక, మాకది మొదటి అనుభవం. నెలరోజుల తికమకలో ప్లేగు పురుగులు (మిన్నల్లులు) ఊరంతా వ్యాపించాయి. దాదాపుఅన్ని వీధుల్లోను యెలుకలు పడటం ప్రారంభమయింది. ప్రజల్లో కంగారు మొదలుపెట్టింది. మొదట్లో పరీక్షకు పంపిన నాలుగు ఎలుకలు ప్లేగుయెలుకలు కావని జవాబు వచ్చింది. కాని, తర్వాత పంపినవన్నీ ప్లేగు ఎలుకలని ప్రకటించారు. క్రమంగా ఎలుకలనుండి మనుష్యులకు వ్యాపించింది. ప్రజలు ఊరువదలడం మొదలెట్టారు. కేవలం ఇద్దరు హెల్తుఇన్‌స్పెక్టర్లు, మందు తగినంతలేక, తంటాలు పడుతున్నారు.

కలెక్టరు ప్రజలను సమావేశపరచి, ప్లేగు ప్రమాదాన్ని తెలియజేసి, ప్రజల బాధ్యతలను యెరుకపరచారు. ఎక్కువమంది ప్లేగు యిన్‌స్పెక్టర్లతో, తగినంత మందు తెప్పించడం అవసరమని మేము తెల్పాము. అందుకాయన అంగీకరించారు. పట్టణ కమ్యూనిస్టు పార్టీ ప్లేగు సమస్యనుపరిశీలించి, కార్యక్రమం వేసుకుంది. ప్రజలందరికి సూదిమందుఇవ్వాలి. ఇండ్లన్నీ సైనో-గ్యాస్ కొట్టాలి. ప్లేగు ప్రాంతాలు ఖాళీచేయాలి. ప్లేగు క్యాంపులు. ఆహార సదుపాయాలు. కొయ్యలు మొదలగు పరికరాలు సప్లయిచేయాలి. ప్లేగునివారణ కమిటీని యేర్పరచాలనే కోరికలతో వొక మెమోరాండం తయారుచేసి, సభలో దాన్ని చర్చించి ఆమోదించిన తర్వాత ప్రభుత్వానికి పంపాము. వారము గడచినా, అదనపు ప్లేగు యిన్‌స్పెక్టర్లు, మందు దిగలేదు. ఆస్తిపాస్తుల రక్షణకు మాత్రము రిజర్వు పోలీసులు వచ్చారు.

ఆదిలోనే ప్లేగు నివారణార్థం కలసి కృషి చేసి, ప్రజలను రక్షించుదామని, స్థానిక కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశాము. ఆంధ్ర కాంగ్రెసు అసెంబ్లీ నాయకుల ఆజ్ఞానుసారం కమ్యూనిస్టులతో కలిసి పనిచేయుటకు వీలు లేదన్నట్లు వారు తెల్పారు. రాజకీయంగా యెన్ని తీవ్ర భేదాభిప్రాయాలున్నా, ప్లేగు వంటి మహామారి బారినుండి సోదర ప్రజలను కాపాడే విషయములో కలిసి పని చేయడం తప్పా? అని ప్రశ్నించితే, "మేమేమి చేసేది, నాయకుల ఆజ్ఞ" అన్నట్లు చెప్పారు; ఇదీ వారి దేశభక్తి; కాని, కలసిరానప్పుడు మనమే చేయాలనేదృష్టితో ఊరు వదలక, భీతి చెందకుండా కృషిచేశాము.

ఇతర జిల్లాలనుండి అదనపు ప్లేగు ఇన్‌స్పెక్టర్లను తెప్పించితేనేకాని, ప్రమాదాన్ని అరికట్టలేమని గుర్తించి, ఆరోగ్యశాఖ డైరెక్టరుదగ్గరకు రాయభారంవెళ్ళి మెమోరాండం యిచ్చాము. శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డి (కాంగ్రెసు - ఎం. ఎల్. ఎ.)గారు కలసి వచ్చారు. డైరెక్టరుగారు ప్రమాద పరిస్థితిని గుర్తించి, మరుసటిరోజే అసిస్టెంటు డైరెక్టరును పంపి, తగినంత మందు, అదనపుప్లేగు యిన్‌స్పెక్టర్లను పంపడానికి ఏర్పాట్లుచేశారు. తంతివార్తలమీద ఆరుగురు యిన్‌స్పెక్టర్లను రప్పించారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరపున, 6 వీధి మీటింగులు జరిపి, ప్లేగు నివారణ విషయమై ప్రజల కర్తవ్యాన్ని యెరుకపరచాము. 'ప్రజాశక్తి' లోని ప్లేగు వ్యాసాన్ని ఆధారంగా తీసుకొని, రెండువేల కరపత్రాలు వేశాము. ఇంటికొకటి కొన్నారు. చదవగల్గినవారంతా చదివారు. ఆరోగ్యశాఖవారు, గవర్నమెంటు ఆస్పత్రి డాక్టరు అందులోని సూచనలను మెచ్చుకొన్నారు. మన కృషిని ఆరోగ్యశాఖవారు గుర్తించారు. "వీరి ఆందోళనవల్లనే, అదనపు ప్లేగు యిన్‌స్పెక్టర్లు రావటం జరిగింది. లేకపోతే చాల కష్టపడేవారమని" ఆరోగ్యశాఖవారు చెప్పారు.

అందరూ యినాక్యులేషన్ తీసుకొనేటట్లు చేయడము; అన్ని యిండ్లు సక్రమంగా గ్యాసు కొట్టేటట్లు చూడడము; మేస్త్రీల తప్పులు, ప్రజల నిర్లక్ష్యతను యెదుర్కొవడము; ప్లేగు తగిలినవారిని ఆస్పత్రికి వెంటనే తీసుకువెళ్లేటట్లు చేయడము, పడిపోయిన పూరి గుడిసెలకు ప్రభుత్వ సహాయం ఇప్పించడము మొదలైనవాటిలో పార్టీసభ్యులు, సానుభూతిపరులు కృషిచేశారు. 14 వేల జనాభాలో 12 వేలకు పైగా యినాక్యులేషన్ చేయించుకున్నారు. దాదాపు యిండ్లన్నీ గ్యాసు కొట్టబడినాయి. ప్లేగు ప్రాంతము రెండుమార్లు పూర్తిగా గ్యాసుకొట్టడము (Total fumigation). యితర ప్రాంతములో బోరియలు వేయుట - మాత్రము జరిగింది. మూడవపర్యాయము ఇప్పుడు చేస్తున్నారు. ప్లేగు భయంకరమైనదేకాదు. మహామొండి వ్యాధికూడా. ఎలుకలు, పురుగులు పూర్తిగా నాశనమయ్యేవరకు ప్లేగును రూపుమాపలేము. లోలోనే రగులుకొంటూ అమాంతంగా బయటపడే రకము. మొన్న మే. జూన్ మధ్య వర్షాలొచ్చినాయి. ప్లేగుఉంటే, బయటపడాలి. ఇంతవరకు యెలుకలు పడటము లేదు. దీన్నిబట్టి ఆరోగ్యశాఖ వారుకూడా, ప్లేగు పోయినట్టేభావిస్తున్నారు. ప్రజలు ఊరు చేరుతున్నారు. జీవితము మామూలుస్థితికి వస్తూంది.

— రాటకొండ నరసింహారెడ్డి

ఉత్తరవిశాఖలో భోజనశాలల నెత్తివేయకూడదు

1944 లో ఉత్తరవిశాఖలో కరువు పరిస్థితులు విషమంగా వున్నరోజుల్లో ప్రభుత్వం 33 ఉచిత భోజనశాలలను తెరచి, శక్తివిహీనులు,నిరాధారులు ఐన మూసలివారికి-పిల్లలకు తిండిపెట్టి, వారినికొంతవరకు కాపాడగల్గింది. ఉత్తరవిశాఖలోని వందలకొద్దీ అన్నార్తులను రక్షించలేకపోయినా, ఈమాత్రమన్నా సహాయం చేయకపోతే వారంతాఅనాదే ప్రాణాల్ని విడచిపెట్టాలిసివచ్చేది. ఇంతవరకు ప్రభుత్వం చేసిన సహాయం ప్రశంసనీయమే.

కాని ఏకారణంచేతనోగాని, ప్రభుత్వం జూన్ నెలాఖరుకు ఈఉచిత భోజనశాలలన్నిటిని మూసివేయాలని నిర్ణయించినట్లు రూఢిగా తెలుస్తున్నది. వారివారి గ్రామాల్లో కరువు అంతరించి ఆర్థికవిధానం కుదుటబడి వీరిని బంధువులుగాని యింకెవరుగాని పోషించ గల్గిన పరిస్థితి ఏర్పడితే - వీరందరిని భోజనశాలలనుండి పంపివేయవచ్చును. కాని, ఈనాడు కోస్తా గ్రామాల్లో పరిస్థితి ఎట్లావుంది? వర్షాలు లేక చోడి, గంటి, కంది మొదలగు పంటలు ఎండిపోయి, చెడిపోయాయి. విత్తనాలు కూడా మిగలలేదు. బియ్యం కొనుక్కుందామంటే, డబ్బు లేదు. ఐర్మా కాందిశీకులఅలవెన్సులు కూడా సరిగ్గా అందుటలేదు. తిండికిలేకకలకత్తావిశాఖపట్నం మళ్ళీ ప్రయాణం అవుతున్నారు. రైతులు వ్యవసాయ పనిముట్లకు, ఎద్దులకు, విత్తనాలకు, మదుపులులేక అవస్థపడుచున్నారు. ఈ విధంగా గ్రామాల్లో ఆర్థికపరిస్థితి చితికిపోతున్నది.

ఈనాడు ఉచిత భోజనశాల లన్నింటిని మూసేసి వాటిలోని రెండు మూడువేలమందిని గ్రామాలకు పంపితే, వీరిగతి ఏంకావాలి? 1944 సంవత్సరంలోవలెనే బిచ్చమెత్తుకొని, ఆకలితో మాడి చనిపోవలసివస్తుంది. ఇది కేవలం అన్యాయం. ఇదే జరిగితే, యింతకాలం ప్రభుత్వం చేసిన సహాయం నిష్ప్రయోజన మవుతుంది. అందుచే వెంటనే దీనిని ప్రభుత్వం గుర్తించి, తన నిర్ణయాన్ని మార్చుకొని, ఉచిత భోజనశాలలను మూసివేయక చేతివృత్తులను, కాన్నవర్క్రమను కాదు. బుట్టల పరిశ్రమ మొదలగునవి నెలకొల్పి జీవనాధారం కల్పించాలని కోరుతున్నాము.

— కె. గోవిందరావు
(కార్యదర్శి, పీపుల్స్‌రిలీఫ్‌కమిటీ)

దొంగ మార్కెట్లు

సత్తెనపల్లి తాలూకాలో ఊటుకూరు 11 గ్రామాలకు వ్యాపారకేంద్రం, సైనెన్సు పొందిన బట్టలవర్తకులు యిచ్చట దొంగ మార్కెట్లో విపరీత ధరలకు అమ్ముతున్నారు. ఈ 11 గ్రామాలలో ఉన్న చేనేత పారిశ్రామికులు కూడా నూలు సప్లయికి ఊటుకూరు గ్రామంమీదే ఆధారపడుతున్నారు. వీరంతా దొంగమార్కెటు రేట్లకు నూలు కొనుక్కోలేక, ప్రతిరోజూ తిరిగివెళ్ళిపోవలసివస్తోంది. ఈ పరిస్థితుల్లో సుమారు 25 మంది యువకులు 10-6-45 వ తేదీని 4 గురు వ్యాపారస్తుల వద్దకువెళ్ళి, బట్టను బయట పెట్టించి, మనిషికి 1 చొక్కాగుడ్డ చొప్పున రు. 400ల వరకును ఒక్కరోజులో సీలింగు రేట్లకు అమ్మించారు. ఈచర్యవల్ల గ్రామంలోఉన్న కొందరు ధనికులకు అసంతృప్తి కలిగింది. ఒక కేసు సందర్భంలో ఆగ్రామానికి వచ్చిన పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుతో వలంటీర్లను గురించి ఫిర్యాదుచేశారు. పరిస్థితులన్నీ గ్రామస్తులకు తెలియజెప్పడానికి ఆరోజే పెద్ద బహిరంగసభ జరిగింది. కామ్రేడ్ దుర్భ కృష్ణమూర్తి దొంగవ్యాపారస్తుల అక్రమాలనరికట్టి ప్రజలకుసక్రమంగా బట్టనుఅమ్మించడంలో ప్రజల సహకారం ఎంత అవసరమో స్పష్టపరిచాడు. దీనితో వర్తకుల ప్రయత్నాలన్నీ విఫలమయాయి. పోలీసు అధికారి జోక్యం కలిగించుకోలేదు.

తిరువూరులో

తిరువూరు నైజాం సరిహద్దునవున్న గ్రామం, తాలూకా కంతకూ ఇది వ్యాపార కేంద్రం. ఇక్కడి బట్టలవర్తకులు చట్ట విరుద్ధంగా నైజాం గ్రామాలకు ఎక్కువ ధరలకు ఎగుమతిచేసి, తాలూకా ప్రజలకు సరుకు దొరక్కుండా చేస్తున్నారు. ఎగుమతిచేయగా మిగిలిన బట్టను దొంగమార్కెటు రేట్లకు అమ్ముతున్నారు. ఈ అక్రమంనుండి ప్రజల్ని రక్షించడానికి స్థానిక కమ్యూనిస్టులు, రైతుసంఘ వర్కర్లు విశ్వయింపుతున్నారు. 5-6-45 న క. భంపాటి రామనరసింహంగారు (నైజాం) తన బండిమీద 8 మెట్టూరుమల్లు తానులు, 48 వాయిలు గుడ్డలు, కొన్ని కోటింగ్ గుడ్డలు, 5 నలభై నెంబరు చాపులు- తిరువూరునుండి తీసుకు వెళ్తుంటే, వాలంటీర్లు పట్టుకుని పోలీస్‌స్టేషనులో ఒప్పగించారు. పై రకాలు తాలూకా ప్రజలకు మందుకైనా దొరకడంలేదు. మెట్టూరు లాంగ్‌క్లాత్ గజం 1రు 0-14-0కు అమ్మవలసియుండగా, రు. 2-8-0వరకు తీసుకొని అమ్ముతున్నారు.

ఇలాగే 10-6-45 న దేశముఖు కొండపల్లి నారాయణరావుగారు (నైజాం) తనబండిమీద 7 వీసెల పంచదార, 6 వీసెల బెల్లం, 8 వీసెల ఉప్పు, 18 వీసెల బరువుగల యినుప కడ్డీలు - వగైరా సామాను తీసుకువెళ్తుంటే, వాలంటీర్లు దారిలో పట్టుకొని, సరుకు పోలీసుస్టేషనులో ఒప్పగించారు.

ఈ సందర్భంలో స్థానిక వాలంటీర్లను (జి. కష్ణారావు, మహబూబ్ సాహెబ్) సర్కిల్ ఇన్‌స్పెక్టరు పిలిపించి, గుడ్డ నైజాముకు వెళ్ళవచ్చుననీ, దాన్ని ఆపడానికి ఎవరికీ అధికారం లేదనీ, తాను యీవిషయంలో ఎట్టిచర్య తీసుకోననీ, తెలియజేశాడు. ఆ తర్వాత, స్టేషన్‌లోవున్న మెట్టూరు మల్లు తాను, వాయిలు తానులు, మాయమైనట్లు పుకారు పుట్టింది. ప్రభుత్వం వెంటనే పైకేసులను విచారించి, దొంగవ్యాపారస్తులమీద, పోలీసు అధికారులమీద చర్యగైకొన వలసిందని కోరుతూ తాలూకారైతుసంఘ కార్యదర్శి సుంకర వీరభద్రరావుగారు హెచ్చరిస్తున్నారు.

*

సవరణ

27-6-45 తేది ప్రజాశక్తి రెండవపేజీలో విశాఖజిల్లా ట్రేడ్‌యూనియన్ మహాసభను గురించి ప్రకటన ఉన్నది. రెండవ కాలం మొదటి పేరా మొదటిలైనులో, "ఆహ్వాన సంఘంలో 17 గురులో 12 గురు సభ్యులు హార్బరు కార్మికులైనప్పటికీ" అని వుంది. 12 గురు కాదు. 3 గురు.

పసిఫిక్కులో మిత్రరాజ్యాల విజయయాత్ర

ఓకినావా దీవిలో మిత్రసేనలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాయి. ఒక లక్షకు పైగా జపానీయులు విహతులయారు. అదే సమయంలో జపాను నదిగడ్డమీదున్న ముఖ్య నగరాలు, నౌకాశ్రయాలు, పారిశ్రామిక కేంద్రాలు మిత్రబాంబులకుగురిఅయి,బూడిద పోగులవుతున్నాయి. "ముఖ్య పరిశ్రమల న్నింటిని మంచూరియాకు చేర్చాము"ని జపానువారే ప్రకటించారు. ఇక జపానులో ఏక్షణాన ఎటునుంచి మిత్రసేనల దండ యాత్ర విరుచుకు పడుతుందో అనే కంగారు నానాటికి పెరుగుతూంది. ఆదండయాత్ర నెదుర్కోడానికి తగిన సన్నాహాలు తీవ్రంగా సాగుతున్నాయి. జపాను మంత్రివర్గం నియంతృత్వాధికారాలు పొందింది.

ఈలోగా జపానువారిమీద మరో పిడుగు విరుచుకుపడింది. బోర్నియో దీవిలో దక్షిణ కోస్తాపైనున్న 'బాలిక్ పాపాన్' అనే రేవు పట్టణంపై మిత్రసేనలు దాడి ప్రారంభించాయి. జపానువారి ప్రతిఘటనను అణగ గొడుతున్నాయి. బోర్నియోలో మిత్రసేనల విజయమంటే, మలయా,సింగపూర్,సుమిత్రా జావా,' సయాం, ఇండో-చైనాల్లో జపాను వారికి ముప్పు మూడిందన్నమాట. అటు బర్మాలో బ్రిటిష్‌వారు విజయ పరంపరలను సాధించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు ఈబోర్నియోకి ప్రమాదం ; అంటే, ఫ్రెంచి ఇండో-చైనా, సయాం, మలయాలపై ఒక పెద్ద మిత్రసేనల అడకత్తెర మూసుకొస్తూందన్నమాట.

చైనాలో

ఇది ఇలా ఉండగా, అటు చైనా దక్షిణ తీరంలో మరికొన్నిముఖ్యకేంద్రాలు సునాయాసంగా చైనావారి వశమయాయి. ఈప్రాంతంలో జపానువారు నామమాత్రంగానే ప్రతిఘటన చూపారు. తమ ప్రధాన సేనల్ని ఉత్తర ప్రాంతాలకు - అంటే గెరిల్లా దళాలు విముక్తి పరచిన ప్రదేశాలమీదికి - మరలుస్తున్నారు.

ఓకినావా, ఫిలిప్పైను, బోర్నియో మొదలైన ప్రాంతాలన్నిటిలోనూ జపానువారు తమ యుక్తికొద్దీ వ్యూహాలు పన్నారు. కాని మిత్రసేనల బలాధిక్యత వాటిని చిందరవందర చేసింది. కాని చైనాలో మాత్రం జపానువారి ఎత్తుగడయథేచ్ఛగ సాగుతూంది. ఎందువల్ల? కమ్యూనిస్టు సేనల, గెరిల్లా దళాల కృషిఫలితంగా విముక్తిపొందిన విశాల ప్రదేశాల్లో ప్రజాపుద్యమం ఉరకలు తీస్తూంది. కొమింటాంగు నియంతృత్వం తొలగిపోవాలనీ, కమ్యూనిస్టుపార్టీ, కొమింటాంగుపార్టీ మొదలైనపార్టీలన్నీకలిసి ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపించి, ఏకముఖంగా జపాన్నెదుర్కొని సంపూర్ణ విజయం సాధించాలనీ, ఆందోళన నానాటికి పెరుగుతూంది. ఈ ఉద్యమం ఎక్కడ ఫలిస్తుందో అని జపానువారి భయం. అందుకే దానిని అణచివేయాలని తన సేనల్ని అటు తిప్పుతూంది. కొమింటాంగు ప్రభుత్వంకూడా యీ ఉద్యమానికి వ్యతిరేకమే. అందువల్ల అటు పోతున్న జపాను సేనల్ని ప్రతిఘటించే ఉద్దేశం వారిలో కనబడడంలేదు. ఇటీవలనే జరిగిన ఏడవ చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో కామ్రేడ్ మావో-సెటుంగ్ యీ విషయాన్నే స్పష్టపరిచాడు.

అంతేకాదు. చైనా ప్రజల్లో నానాటికి వ్యాప్తి చెందుతూన్న ప్రజాస్వామికోద్యమం పట్ల కొమింటాంగు ప్రభుత్వానికున్న ద్వేషాన్ని పురస్కరించుకొని, ఏదో ఒక విధంగా వారితో సంధి కుదుర్చుకోగలమనే ఆశకూడా జపానుఫాసిస్టుల్లో పెరుగుతూంది. మావో-సెటుంగ్ దీనిని గమనించాడు - ఇలాంటి ప్రమాదం సంభవించకుండా చూడాలని చైనా ప్రజల్ని హెచ్చరించాడు.

అమెరికా మతాధికారుల ధోరణి

జపానువారి ఈ దురాశలకు దోహదమిస్తున్నది చైనా కొమింటాంగు ప్రభుత్వం మాత్రమేకాదు. మిత్రరాజ్యాల్లో కొందరి ధోరణికూడా వీరికెంతో అనుకూలంగాఉంది. జపాను ఫాసిస్టుల్ని సమూలంగా హతమార్చడమంటే-చైనాలోని అభివృద్ధి నిరోధకులపై కూడా పెద్ద దెబ్బతీయడమన్నమాట. అంటే అక్కడి ప్రజాశక్తుల బలాన్ని ఇనుమడింపజేయడమన్న మాట. ఇది అమెరికాలోని అభివృద్ధి నిరోధకులకు ఇష్టంలేనట్టుంది. అందువల్ల జపానుమీద మిత్రరాజ్యాల దండయాత్రయొక్క ఉధృతాన్ని మందగింపజేయాలని వీరుచూస్తున్నారు. ఇందుకు ఉదాహరణ చూడండి : "జపాను బేషరతుగాలొంగిపోయే వరకు యుద్ధం సాగించాల"ని అమెరికాలో, మతాధికారుల బురఖా వేసుకున్న 60 మంది ప్రజాపీడకులు ఈమధ్యఒక ప్రకటన చేశారు. అందులోఇలా ఉంది:

"జపాను పూర్తిగా ధ్వంసమయేవరకు యుద్ధం సాగించడమంటే, లక్షలకొలది మన బిడ్డల్ని మృత్యువాత పెట్టడమన్నమాట జపాను నగరాల్లో, రక్షణలేకుండా క్రిక్కిరిసి ఉన్న జపాను స్త్రీ, శిశువులపై బాంబులు కురిపించడం, ఎంత మిలిటరీ దృష్టితో చూచినా మానవత్వానికి, భవిష్యత్ శాంతికి దోహదం కాజాలవు" ఈవిధమయిన ప్రచారంతో అమెరికా ప్రజల్లో యుద్ధంపట్ల అసంతృప్తిని రెచ్చగొట్ట జూస్తున్నారు. చైనాలోని కోట్లకొలది స్త్రీలను, శిశువులను చిత్రవధ చేసినప్పుడు ఈ 60 మంది 'దైవభక్తులు' ఏం చేస్తున్నారో ; అచిత్రవధలు సాగించిన వారి, మన కలకత్తా చిటగాంగ్‌లపై నిప్పులు చెరిగినవారి, కోరలు పీకివేయడం - వీరి దృష్టిలో "రక్షణ లేకుండా, క్రిక్కిరిసిఉన్న స్త్రీ, శిశువులపై బాంబులు కురిపించడం ; ఇలాంటివారి అండచూచుకొనే జపానువారు మెల్లమెల్లగా సంధిప్రయత్నాలకు పూనుకుంటున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి. కాని చైనాలో నానాటికి పెంపొందుతూన్న ప్రజా ఉద్యమం, అమెరికా బ్రిటనుల్లోని ఫాసిస్టు వ్యతిరేక ప్రజాశక్తులు-ఇలాంటివారి ఆటలను అరికట్టగలవు. జపాను బేషరతుగా లొంగిపోయి, అంతిమవిజయం చేకూరేవరకు యుద్ధం సాగేలా చేయగలవు.

— తాపీ మోహన్‌రావు

2—7—1945

బెల్జియం రాజు రాజ్యకాంక్ష

అంతరించిపోతున్న రాజ్యాధికారాన్ని పట్టుకొని ప్రాకులాడబోతున్నాడు మరోరాజు. నాజీమూకలకు బెల్జియం పాదాక్రాంతమైనప్పుడు లియోపాల్డు రాజు నాజీలకు పట్టుబడ్డాడు. అతని మంత్రులు, పీర్లస్ మొదలైనవారు బెల్జియంలో కొంతమంది ఏజంట్లనుపుంచి, జర్మన్లతో సహకారం సాగించమన్నారు. జర్మన్ల దోపిడీని, ప్రజాపీడనాన్ని యథేచ్ఛగ సాగనిచ్చారు. లియోపాల్డు హిట్లరు కిరాతకునితో అభినందన సందేశాలు యిచ్చి పుచ్చుకున్నాడు.

కాని ప్రజలు, నాజీలను తరిమిగొట్టి తమ దేశాన్ని విముక్తి పర్చుకోడానికి దీక్షబూనారు. కమ్యూనిస్టుపార్టీ మొదలైన ప్రజాపక్షాల నాయకత్వాన గెరిల్లా పోరాటాలు, స్వాతంత్ర్యోద్యమం సాగించారు ఈ పక్షాల దేశభక్తి, ప్రజాసేవా తత్పరతను విశ్వాసభవంలో గుర్తించారు. లియోపాల్డుని, అతని సామ్రాజ్యవాద మంత్రివర్గాన్ని ఏవగించుకున్నారు.

మిత్రసేనల సహకారంతో బెల్జియం ప్రజలు తిరిగి స్వాతంత్ర్యంపొందారు మిత్రమండలిలోని సామ్రాజ్యవాదులు పీర్లన్‌నితిరిగి ప్రజల నెత్తిమీద కూర్చోపెట్టారు. కాని, ఎంతకాలం కూర్చోగలడు ? ప్రజావెల్లువ అతన్ని తుడిచిపెట్టేసింది. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించుకుంది. దైవంతిన పక్షాల నెదుర్కొంటూ యీ మంత్రివర్గం నాటికి ప్రజల మన్ననలను పొందుతూంది.

ఇంతలో లియోపాల్డు రాజు [illegible] వచ్చాడు. తిరిగి సింహాసనాధి [illegible] గుటకలు ప్రారంభించాడు. ప్రజా [illegible] నాయకులువెళ్ళి 'వద్దుసుమా' అని [illegible] చెప్పారు. వినలేదు. పోనీ 'రాజు [illegible] రావడం'అనే సమస్యమీద ప్రజాభిప్రా[illegible] తీసుకుందామని సలహా చెప్పారు. [illegible] పెట్టాడు. ఈలోగా ఇతని ధోరణిచూ[illegible] యం ప్రజల్లో ఆవేశం పొంగులు [illegible] "రాజు దేశంలో తిరిగి కాలుపెట్టకూ[illegible] బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగా[illegible] "ఇక జరిగే ఘటనలకు నేను బాధ్యు[illegible] కాను. దానికంతా బాధ్యత లియోపాల్డు[illegible] అంటూ నిరసన సూచకంగా మంత్రి[illegible] రాజీనామా యిచ్చింది. ఈవ్యతిరేకత [illegible] లక్ష్యం చేయకుండా లియోపాల్డుతిరిగివ[illegible] దేశవ్యాపిత సమ్మె ప్రారంభిస్తామని కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేసింది.

యుగోస్లావియా రాజు పీటర్, గ్రీసు రాజు జార్జి, ఇటలీరాజు ఎమాన్యుయల్, వీరంతా ఈ ప్రజాశక్తికి తల ఒగ్గకతప్పింది కాదు. లియోపాల్డు కూడా అంతేచేయక తప్పదు.

సిమ్లా ప్రతిష్టంభన: పరిష్కారమార్గం

కేంద్రప్రభుత్వానికి సభ్యుల్ని సూచించే విషయంలో కాంగ్రెసు - లీగుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంవల్ల వేవెల్ చేతికి సర్వాధికారాలు వచ్చాయి. వివిధ పార్టీలవారు వేర్వేరుగా సభ్యులపేర్లను సూచించవలసిందనీ, అప్పుడు తాను అందరికి న్యాయం కలిగేలా నిర్ణయం చేస్తాననీ, ప్రకటన చేశాడు.

ఈ విధంగా సామ్రాజ్యవాదుల నిర్ణయంవల్ల ఏర్పడబోయే కొత్త కార్యనిర్వాహకవర్గం కాంగ్రెసునుగాని, ముస్లింలీగ్‌నిగాని, సంతృప్తి పరచదు. పైగా, వైస్రాయి రామస్వామి మొదలియార్, ఫిరోజ్‌ఖాన్‌నూన్‌ల వంటివారిని కొందరిని కార్యనిర్వాహకవర్గంలోకి తీసుకోవచ్చు. అప్పుడు కాంగ్రెసు, లీగు నాయకులకు రెండేరెండు మార్గాలుంటాయి: వైస్రాయి నిర్ణయాన్ని వ్యతిరేకించనైనావ్యతిరేకించాలి. లేదా తమలోతాము సమాధానానికి రాజాలనందువల్ల యేర్పడే బలహీనమైన కార్యనిర్వాహకవర్గంలోచేరి, ప్రభుత్వభారాన్ని మోయనైనామోయాలి.

ఇందులో ఏది జరిగినా, భారతీయులు ఆశాభంగం పొందక మానరు. ప్రస్తుత పరిపాలనా విధానం దేశంలో తీవ్రమైన అసంతృప్తికి కారణమైంది. తమ నాయకులు ధైర్యంగా ఏకాభిప్రాయానికివచ్చి, రాజకీయ ప్రతిష్టంభనను అంతమొందించుతారని ప్రజలు కుతూహలంగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత నిర్బంధ విధానం, ఆర్థిక సంక్షోభం మటుమాయమవుతాయని ఉవ్విళ్ళూరుతున్నారు. వీరంతా ఆశాభంగం పొందక మానరు.

కాబట్టి, సిమ్లాలో యిప్పుడు సమావేశమవుతూన్న కాంగ్రెసు నాయకులు, లీగ్ నాయకులు, మరొకసారి రాజీకి ప్రయత్నించడం అవసరం. కాంగ్రెసు - లీగ్‌ల మధ్య సమాన ప్రాతినిధ్యాన్ని ఉభయ పక్షాలవారు అంగీకరించి, ఒకే జాబితాను సూచిస్తే, ప్రధాన సూత్రాలపై యీ రెండు సంస్థల మధ్య యేర్పడ్డ అభిప్రాయ భేదాలు తొలగగలవు. అంటే, కార్యనిర్వాహక వర్గంలో కాంగ్రెసు కెన్నిస్థానాలుంటే, ముస్లింలీగ్‌కికూడా అన్నే స్థానాలుండాలి. (ఉదాహరణకు 5 : 5) అప్పుడు కాంగ్రెసు ప్రతినిధులలో ఒక జాతీయ ముస్లింకూడా ఉండవచ్చును. ఈ10 మంది పేర్లను కాంగ్రెసు - లీగ్‌లు కలిసి బలపరచాలి. ఆ తరవాత సిక్కులు, నిమ్నజాతులవారు మొదలైన అల్పసంఖ్యాకుల్ని నలుగురిని కూడా, వారివారి ప్రతినిధులతో సంప్రతించి, సూచించాలి.

దీన్నిబట్టి కాంగ్రెసు ఒక హిందువుస్థానాన్ని వదులుకొని, ఒక జాతీయ ముస్లిం ప్రతినిధిని చేర్చుకోవలసియుంటుంది. అప్పుడు ముస్లింలీగ్ కూడా జాతీయ ముస్లిం ప్రతినిధిని వ్యతిరేకించకూడదు. ఈ పరిష్కారమార్గాన్ని హిందూమహాసభ తీవ్రంగా వ్యతిరేకించవచ్చు. అయితే, ముస్లిముల సహకారంకొరకు, మన ప్రధాన జాతీయసంస్థయైన కాంగ్రెసు యీమాత్రపు విశాలదృష్టితో మెలగవద్దా ? వైస్రాయి తన యిష్టంవచ్చిన నిర్ణయాన్ని రుద్దకుండా చేయడానికి, చొరవను తమచేతుల్లోనే ఉంచుకోడానికి, ఇంతకంటె వేరుమార్గం లేదు.

కాబట్టి, కాంగ్రెసు నాయకులకూ, లీగ్ నాయకులకూ నేను చేసే విజ్ఞప్తియేమంటే: అపోహలను, దురభిమానాలను అవలకునెట్టి, ప్రజాకోటియొక్క క్షేమాన్ని ఆలోచించి, వేవెల్ ఎత్తుగడను భగ్నంచేయండి. బలమైన ఐక్య కేంద్రప్రభుత్వాన్ని నిర్మించండి ; అల్పసంఖ్యాకుల ఆదర్శాన్ని పొందండి; నిరంకుశాధికారుల అడ్డంకుల్ని ఎదుర్కొంటూ, ప్రజాజీవనాన్ని తిరిగి ప్రజ్వలింపజేయండి ;;

3-7-45 — పి. సి. జోషి.

పోలెండు పునర్నిర్మాణం

తాపీ మోహన్‌రావు

జూన్ 22 పోలెండుకొక చరిత్రాత్మక దినం. ఆనాడు పోలెండు సమస్య పరిష్కారమయింది. ప్రస్తుతం లండన్‌వున్న పోలిష్ నాయకులలోంచి మికోలాజిక్ మొదలైన ముగ్గురుప్రజాస్వామ్యవాదులూ, పోలెండులో నివసించే మరోఇద్దరూ - కొత్తగా వార్సా ప్రభుత్వంలో చేరుతున్నారు. ఇటీవల మాస్కోలో జరిగిన చర్చల్లో చివరకు ఏకగ్రీవంగా అంగీకారంకుదిరి, పోలెండు తగాదా పరిష్కారమైంది. క్రైమియా నిర్ణయాన్ననుసరించి పోలెండులో "తాత్కాలిక జాతీయైక్య ప్రభుత్వం" ఏర్పడింది. ఆనాడు యూరప్‌కే ఒక సుదినం.

ఈ సందర్భంలో, పోలెండుయొక్క ఇటీవలి చరిత్రను కొంత పర్యాలోకించడం అప్రస్తుతం కాదు. 1939 కి పూర్వం పోలెండులో పరిస్థితులేమిటి? దేశంలో సాగుబడియైన యావత్తు భూమిలో మూడింట రెండువంతులు 18000 మంది జమీందారుల చేతుల్లో ఉండేది. మిగిలిన ఒకవంతు భూమిని 40 లక్షలమంది రైతులు పంచుకోవలసి వచ్చేది. అదీ ఇదీ సాకుచెప్పి, ఈ కాస్త భూమిలోనుంచి కూడా జమీందారులు కాజేస్తూండడం కొత్త సంగతికాదు. ఈ రైతులకు విద్యాసౌకర్యాలు సున్న.

ఇక ఆ దేశంలోని బైలో రష్యన్, ఉక్రేనియన్ మొదలైన మైనారిటీ జాతుల సంగతి వేరే అడగ నక్కరలేదు. జమీందారీ భూములలో పనిచేసే పశువులకూ-వీరికి ఏమీ తేడా ఉండేదికాదు. వీరి భాష, సంస్కృతి, సంప్రదాయాలు పూర్తిగా అణచివేయబడ్డాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే, మధ్యయుగాలనాటి నిరంకుశత్వం వీరవిహారం చేసింది 1939 కి పూర్వపు పోలెండులో.

మానవ సహజమైన జీవితంకోసం, తమ కనీసపుఅవసరాలను తీర్చగల భూమికోసం, రైతులు తహతహలాడారు. కనీసహక్కుల కోసం మైనారిటీ జాతులు కుమిలిపోయాయి.

దేశంలో ఇలాంటి దారుణ పరిస్థితులను నెలకొల్పిన ఆనాటి పాలకవర్గం అంతర్జాతీయంగా కూడ దాని కనుగుణ్యమైన పోకడనే పోయింది. హిట్లరు, ముసోలినీలతో వీరు చెలిమి కుదుర్చుకున్నారు. సోవియటుపై కత్తికట్టారు.

1939 నాటి సంఘటనలు

ఈవిధానంయొక్క పర్యవసానమే 1939 సంఘటనలు. జర్మనీ ప్రమాదంనుండి పోలెండును కాపాడ్డాన్నిగురించి చర్చలు జరిగిన రోజులవి. ఫ్రాన్సు, బ్రిటన్, సోవియట్లు పోలెండును కాపాడాలని అంగీకరించాయి. కాని ఆ రక్షణ బాధ్యతను నిర్వహించడానికి సోవియట్ సేనలు పోలెండుగుండా పోరాదని పోలెండు ప్రభుత్వం నిరాకరించింది. ఎందువల్ల? సోవియట్ సేనలువచ్చి నాజీజర్మనీని ఎదుర్కోవాలనే కోరిక వారికి లేదు. నాజీ జర్మనీయే దండెత్తివెళ్ళి, సోవియట్‌ను హతమారుస్తుందని వారి ఆశ; అందుకు కావలిస్తే పోలెండును రాజబాటగా చేయడానిక్కూడా వారికి అంగీకారమే. ఆపైని జర్మనీని మంచి చేసుకొని, మునుపటికన్నా విశాలమైన భూముల్ని కొల్లగొట్టాలని ఉవ్విళ్లూరారు.

ఇలాంటి దుర్బుద్ధులు పోలెండును లోలోపం దొలిచేశాయి. నాజీల మొదటి తాకిడికే పోలెండు ఇసుకమేడలాగా కూలిపోయింది.

పాతపోలెండు కూలిపోవడంతో నూతన పోలెండుకు పునాదు లేర్పడ్డాయి. జర్మన్ దురాక్రమణదారుల దోపిడీకి, హత్యాకాండకు పోలెండు ప్రజలు కోపోద్దీపితు లయ్యారు. తమ మాతృదేశాన్ని తిరిగి దక్కించుకోవాలని దీక్షకంకణు లయారు. తమకీ దుర్గతిని తెచ్చిపెట్టిన మునుపటి దుష్టగ్రహాలను తిరిగి దేశంలో అడుగుపెట్టనివ్వకుండా చేయాలని నిశ్చయించుకున్నారు.

పోలెండు కార్మికపక్షం, రైతుపార్టీ, సోషలిస్టుపార్టీ, డెమాక్రటిక్ పార్టీలు నాలుగూ పోలెండులో ముఖ్య రాజకీయపార్టీలు. ప్రజల్లో ఉప్పొంగిన స్వాతంత్ర్య సమరోత్సాహానికి ఈనాలుగూ ఒక నిర్మాణ స్వరూపాన్నిచ్చి, రహస్య ఉద్యమాలను నడిపాయి; గెరిల్లా పోరాటాలకు శంఖం పూరించాయి.

ఈ స్వాతంత్ర్య సమరంలో నాయకత్వం వహించిన పక్షాలన్నీ కలిసి 1943లో వార్సాలో 'నేషనల్ పీపుల్సు కౌన్సిల్'ను స్థాపించాయి. మరికొంత కాలానికి 'దేశస్వాతంత్ర్య సంఘం' ఏర్పడింది. ఈసంఘంయొక్క నాయకత్వాన పోలెండు స్వాతంత్ర్య సమరం మహోన్నత స్థాయికి పోయింది. విస్పష్టమైన రాజకీయ పంథా, విశాలమైన ప్రజాస్వామిక పద్ధతులపై ప్రజాజీవన పునర్నిర్మాణం ఆశయంగా ప్రకటించి, స్వాతంత్ర్యసమరాన్ని నడుపసాగిందీ సంఘం. వీటి నాయకులు ప్రజలలోనుంచి వచ్చి, స్వాతంత్ర సమరాగ్నిలో సానదేరిన యోధులు.

ఈసంఘానికి సోవియట్‌ప్రభుత్వం అన్ని విధాల దోహద మిచ్చింది. వేలకొలది పోలెండు యువకులకు సైనికశిక్షణ నిచ్చింది. వారికి ఆయుధాలు సప్లయి చేసింది. పోలెండును విముక్తి పరచడానికి ఆసేనలు రణరంగంలో దూకాయి.

లండను పోలుల కుట్రలు

'దేశ స్వాతంత్ర్య సంఘం' ఏర్పడడంతో పరిస్థితులు ఎటుమొగ్గుతున్నాయో గమనించారు లండనులోని సామ్రాజ్యవాద ముఠా. సోవియట్‌కన్నా బ్రిటన్, అమెరికా సేనలే ముందుగా పోలెండును ప్రవేశిస్తాయి - వాటి వెనకనేవెళ్ళి హాయిగా వెనుకటిభోగాలనుభవించవచ్చునని వీరుఆశించారు. కాని, ఆఆశ అడియాసఅయింది. అంతేకాదు, తమ ఆస్తులన్నీ ప్రజలపరం అయిపోయేలా వుంది; పోలెండులో ఇక తమకు నిలువ నీడైనా దొరకదని గుర్తించారు. "పోలెండు దేశస్వాతంత్ర్య సంఘం" మీద, దానికి అండగా నిలచివున్న సోవియట్ యూనియన్ మీద, నీచాతినీచమైన విషప్రచారం సాగించారు. మిత్రరాజ్యాల మధ్య చీలికలు తేవానికి యెన్నో కుట్రలు జరిపారు. బ్రిటన్, అమెరికాలలోని సామ్రాజ్యవాద, అభివృద్ధి నిరోధకులు వీరికి మద్దతు యిచ్చారు. పాతకుల శివమ్ని చిరవరిచితా లే.

ఈ దృక్పథంయొక్క ప్రమాదకర స్వభావాన్ని మికోలాజిక్ లాంటివారు కొంతమంది గుర్తించారు. అందరికీ తృప్తికరమైన ఒడంబడిక కుదుర్చుకోడానికి ప్రయత్నించారు. మికోలాజిక్ మాస్కోవెళ్ళి చర్చలు జరిపారు. కాని ఇలాంటి ఒడంబడిక కుదరడం లండన్‌లోని పోలిష్ సామ్రాజ్యవాదులకు ఇష్టంలేదు. వారంతా ఏకమై మికోలాజిక్‌ని ప్రధానమంత్రి పదవిలోనుంచి తొలగించారు.

తాత్కాలిక ప్రభుత్వం

ఇక లండనుముఠాతో లాభంలేదని స్పష్టమయింది. విముక్తి పొందిన లుబ్లిన్ నగరంలో వివిధపక్షాల నాయకులు 1944 డిసెంబరు మాసంలో సమావేశమయి 'దేశస్వాతంత్ర్యసంఘాన్ని' తాత్కాలిక ప్రభుత్వంగా మార్చాలని తీర్మానించారు. ఇలా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వవర్గాన్ని మాస్కో వెంటనే గుర్తించింది. కాని, బ్రిటన్, అమెరికాలు గుర్తించలేదు. సోవియట్ వ్యతిరేక కుట్రలు సాగించడానికి లండను ముఠాకు ఈరెండుప్రభుత్వాలపై ఇరి ఎంతోతోడ్పడింది

హత్యాకాండ

ఈ ముఠా అంతటితో ఆగలేదు. వార్సా నగర సమీపానికి రెడార్మీ రాగానే, సోవియట్ అధికారులతోగాని, మిత్రమండలితోగాని ఆలోచించకుండానే వార్సాలో తిరుగుబాటు రెచ్చగొట్టారు. లక్షలకొలది వార్సా ప్రజల ప్రాణాలు బలిఅయాయి. ప్రపంచమంతా దానిని ఖండించింది. కాని పోలెండు ముఠా అన్నదేమిటి? "రెడార్మీ వచ్చింది కదా అని ఉబ్బిపోయి వార్సా ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారు. తనను నమ్ముకొని ఇలా చేసినందుకు రెడార్మీ బాగానే గొంతు కోసింది." - అని సోవియట్‌పై మరో రాయి విసిరింది. ఈవిధంగా సోవియట్ వ్యతిరేక కుట్రలను కొనసాగించడానికి, ఎన్ని లక్షల పోలెండు ప్రజలనయినా బలిచేయడానికి ఈ నీచులు జంకలేదు. అంతేకాదు. రెడార్మీ విముక్తిచేసిన ప్రాంతాలన్నిటిలోను కొంతమంది ఖూనీకోరులను నియమించారు. రెడార్మీ యోధుల్ని, సైనికోద్యోగుల్ని సోవియట్ అభిమానుల్ని, తాత్కాలిక ప్రభుత్వ అనుచరుల్ని దారుణంగా హత్యచేయడం వీరి పని.

పోలెండులో ఇలాంటి హత్యాకాండకు పూనుకుందీ లండనుముఠా. అదే సమయములో బ్రిటన్ అమెరికాలకు సోవియట్‌తో యుద్ధం తెచ్చిపెట్టడానికి చేయవలసిన ప్రచారమంతా చేస్తూవచ్చింది.

క్రయిమియా నిర్ణయం

ఈ మూడు రాజ్యాల నాయకులు క్రైమియాలో సమావేశమయినప్పుడు పోలెండు సమస్యను చర్చించారు. దాని ప్రమాదకర స్వభావాన్ని గుర్తించారు. పోలెండులోని తాత్కాలిక ప్రభుత్వాన్ని విస్తృతంచేసి, ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు లండనులోని పోలెండుముఠా, బ్రిటన్‌లోని ఫాసిస్టు అనుకూలురు మాత్రమే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఇతర ప్రపంచమంతా దీనిని అభినందించింది. కాని, ఈ నిర్ణయాన్ని అమలు జరపవలసిన సమయం వచ్చేసరికి బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు దానికి విపరీతవ్యాఖ్యానాలు చేయసాగాయి. పోలెండులో ప్రజాఉద్యమం నిర్మించుకున్న తాత్కాలిక ప్రభుత్వాన్ని పూర్తిగ రద్దుచేసి, దాని స్థానంలో మరో కొత్త ప్రభుత్వవర్గాన్ని స్థాపించాలని బ్రిటన్, అమెరికా ప్రభుత్వవర్గాల కోరాయి. ఇది క్రైమియా నిర్ణయం కాదు - పోలెండులోఉన్న ప్రభుత్వాన్ని విస్తృతం చేయడమే ప్రస్తుత కర్తవ్యమని సోవియట్ ప్రభుత్వం నొక్కిచెప్పింది.

సరిగా ఇదే సమయంలో లండనుముఠా పోలెండులో తన ఖూనీకోరులద్వారా సాగిస్తున్న కుట్ర బయటపడింది. దానితో యీ దుష్టగ్రహంయొక్క నిజస్వభావం దాచుదామన్నా దాగని స్థితికి వచ్చింది. ఇక వీరిని వెనుక వేసుకురావడానికి బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలకు మొహం చెల్లలేదు. పోలెండులోని తాత్కాలిక ప్రభుత్వాన్నే, మరి కొంతమంది ప్రజాస్వామికవాదులను చేర్చి, విస్తృతం చేయడానికి అంగీకరించారు.

1939 నుండి అంతర్జాతీయ రాజకీయాలను కల్లోలపరుస్తూవచ్చిన ఒక విషమ సమస్య యీవిధంగా పరిష్కారమయింది. ఇది ఒక్క పోలెండు ప్రజల విజయం మాత్రమేకాదు. ఈనాడు ఉరకలుతీస్తున్న యావత్తు యూరప్ ప్రజా వుద్యమానికి యిది విజయం.

ఉజ్వల భవిష్యత్తు

సోవియట్ ప్రభుత్వంయొక్క చేయూతతో, రెడార్మీ అండతో, పోలెండు ప్రజా దాస్యమనే అంధకారంలోంచి బయటపడింది. ఉజ్వల భవిష్యత్తు నందుకోబోతూంది. ఈనాడక్కడి సిరిసంపదలు ప్రజా సామాన్యంయొక్క సొత్తు. ప్రతిరైతుకి తగినంత భూమిని పంచియిస్తున్నారు. మునుపు ఒక వేయిమంది చేతిలో ఉండే 8 లక్షల ఎకరాలను ఈనాడు ఒకలక్షమందిరైతులకు పంచి ఇచ్చి వారిజీవితాన్ని సుఖవంతం చేశారంటే పోలెండులోని తాత్కాలిక ప్రభుత్వంయొక్క ప్రజాస్వామిక స్వభావం ఆచరణలో ఋజువవుతూంది. మిన్‌స్కు-మజౌకి ప్రాంతపు సహకార సంఘం రైతుయువకులకోసం రెండు హైస్కూళ్ళను నడుపుతూందంటే, ఈనాడు పోలెండు ప్రజలు తమ బాగోగులకు తామే అధినాథులయ్యారన్న విషయం స్పష్టమవుతూంది. పరిశ్రమలింకా పూర్తిగా పని చేయకపోతున్నా, రైతుల, కార్మికుల అవసరాలకోసం ధాన్యం ప్రత్యేకిస్తున్నారు. కార్మికులు రైతులకు భూమిని పంచిఇవ్వడం విషయంతో తోడ్పడుతున్నారు. గ్రామ, పట్టణ జీవితాలకు ఇకమీదట ఎంత చక్కని సామరస్యం ఉంటుందో దీనిని బట్టి విశదమవుతూంది. ఈవిధంగా ప్రజాస్వామిక సూత్రాలను ఆచరణలో పెడుతూన్న ప్రభుత్వం మొట్టమొదటిసారిగా పోలెండులో యేర్పడింది. ఆ ప్రభుత్వమే యీనాడు విస్తృతమై సుస్థిరమయింది.

ఒకప్పుడు మధ్య యుగాల నిరంకుశత్వంతో రోతపుట్టిస్తూ, తగాదాలకు కారణభూతంగా ఉండిన పోలెండు, యీనాడు ప్రజాస్వామ్యానికి ఆటపట్టుగా మారి, ఉజ్వల భవిష్యత్తువైపు పురోగమిస్తూంది.

(7 వ పేజీ తరువాయి) గట్టిగా యెదిరించి బుద్ధి చెప్పినారు. ప్రగడ కోటయ్య తన ముఠాతో కాలికి బుద్ధిచెప్పాడు. ఈ పరాభవాన్ని పట్టలేక గ్రామంలో వున్న కామ్రేడ్సు యిండ్లమీదకు యీ రౌడీలు తగవుకు పోయారు. కామ్రేడ్ రావి కోటేశ్వరరావును ఒంటరిగా ఉండడంచూచి కొట్టినారు. గ్రామ ప్రజలు యీ పరిస్థితులు చూచి గట్టిగా బుద్ధిచెప్పినారు.

— మా విలేఖరి

అన్యాయాలు-అక్రమాలు

గుడివాడ తాలూకాలో నాట్లు ప్రారంభమయాయి. పార చెక్కుడుకు తగినన్ని పారలు లేక, రైతులు బాధపడుతున్నారు. తాలూకా డిమాన్ స్ట్రేటరుగారికి సుమారు 500 పారరేకులు వచ్చినా, రైతులకవి అమ్మలేదు. ధరలజాబితా యింకా రాలేదని జవాబు చెపుతూ వచ్చారు. నెలరోజులక్రితం సరుకు వచ్చినా, ధరల జాబితాను తెప్పించుకోడానికి వ్యవధిలేదు కాబోలు వీరికి! ఇప్పుడా జాబితా వచ్చింది. (21-6-45 వ తేదీ రిపోర్టు). రేకులు పాసలకిందో సరికించవలసిఉంది. పరికిన ఛార్జీలకు అప్రూవల్ పొందవలసియుంది. దీనికి మరికొంత కాలయాపన! రైతులు పారల కొరకు పడిగాపులు పడుతున్నారు. మార్కెట్లో ఎక్కడాపారలులేవు. కొద్దిగా ఉంటే, రేకు 13 రు. 1-2-0 చొప్పున రహస్యంగా అమ్ముతున్నారు. ఇప్పటికైనా డిపార్టుమెంటువారు మేల్కొని, సకాలంలో వ్యవసాయ పనిముట్లు సప్లయి చేయవలసిందని తాలూకా రైతుసంఘ సంయుక్త కార్యదర్శి తాళ్ళూరి మంగపతిరావుగారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

కవుతరం కరణం

అధికవంటల ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం రైతులకు వేరుసెనగవిండి, ఆముదపు పిండి అప్పులమీద సప్లయిచేస్తూంది. అప్పులపారాలమీద గ్రామకరణాలు భూమినెంబరు, విస్తీర్ణము, వేసి, సర్టిఫై చేయవలసియుంది. కాని, గుడివాడ తాలూకా కవుతరం పెదకరణంగారు, తహసిల్దారుగారి ఆర్డరులేనిదే సర్టిఫై చేయనని నిరాకరిస్తున్నారు. ఈ విషయం తహసిల్దారుగారికి రైతుసంఘ ప్రచారకులు తెలియజేయగా, ఇదుగో పంపుతాను అదుగో పంపుతాను - అని కాలయాపనచేస్తున్నారు. ఇట్టి స్థానికాధికారుల అడ్డంకులు అధికపంటల ఉద్యమానికెంత నష్టమో ప్రభుత్వం గుర్తించవలసియుంది.

సర్వవరం మునసబు

లింగగిరి పరగణాలో సర్వవరం గ్రామ మునసబు ప్రజలవద్ద నేషనల్ సేవింగ్సు బాండ్లకు డబ్బువసూలుచేసి, రసీదులు యివ్వనందుకు ఆ గ్రామస్థులు బెజవాడ సబుకలెక్టరు గారికి ఫిర్యాదు చేసుకున్నారు. 20-6-45 న జగ్గయ్యపేట డెప్యూటీ తహసీల్దారు సర్వవరం వచ్చి, విచారణచేసి, కేసులో తీర్పు వచ్చేవరకు గ్రామమునసబును సస్పెండు చేస్తూ ఉత్తరువు జారీచేశారు.

చెక్కపల్లి మొఖాసాదారు

నూజివీడు తాలూకాలో చెక్కపల్లి గ్రామ మొఖాసాదారు చెరువులకు మరమ్మతు చేయించక, రైతుల బాగోగులు చూడక, తన స్వార్థమే ప్రధానంగా ఎంచుతున్నాడు. ఈ గ్రామంలో 5 చెరువులున్నాయి. ఇందులో పెద్దచెరువుకింద సుమారు 300 యకరాలు సాగవుతున్నాయి. ఉన్న 2 తూములలో ఒక తూము మొఖాసాదారు భూమికి (30 యకరాలు), రెండవ తూము రైతుల భూములకు (270 యకరాలు) ఉపయోగపడుతున్నాయి. మొఖాసాదారు సొంతభూమికి నీరు పూర్తిగా సప్లయి అయిన తరవాతగాని రైతులు తమ భూములకు నీరు తెచ్చుకోడానికి వీల్లేదు. కొత్తచెరువు అనే మరొక చెరువుకింద 30 యకరాలు సాగవుతాయి. కాని, చెరువుకు మరమ్మతు లేక 15 యకరాలలో మాత్రమే రైతులు ఊడ్చుకొన గల్గుతున్నారు. సరిగా రిపేరు చేస్తే, మరొక 150 యకరాలు సాగు కాగలదు.

గ్రామానికి సంబంధించియున్న అడవిలో రైతులు చాలా కాలంనుంచి కంప, కర్ర తెచ్చుకోవడం ఆచారంగా ఉంది. మొఖాసాదారు, అదంతా తన సొంతబీడు అనిచెప్పి, రైతుల హక్కును భంగపరిచాడు.

మాలపల్లెలో తేర వెంకటరత్నం అనే కూలీ మొఖాసాదారు చెప్పినట్లు రైతులకు వ్యతిరేకంగా తనతో కలసిరానందున, అతని పెరట్లో మానేపల్లి వసంతం అనే తన ముఠాకు చెందిన మరొక కూలీని దౌర్జన్యంగా ప్రవేశపెట్టాడు. ఒక యిల్లు నేయించే యేర్పాట్లలో అతను ఉన్నాడు. ఈ పరిస్థితిలో తాలూకా రైతుసంఘ కార్యదర్శి చలసాని రాజగోపాలంగారు, కడియాల పిచ్చయ్యగారు మొఖాసాదారు వద్దకువెళ్ళి, ఈ అన్యాయాన్ని మానవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మొఖాసాదారు "మీరు స్వాతంత్ర్యంకోసం పనిచేయాలిగాని, ఇటువంటి చిన్న విషయాలలో కలుగజేసుకొనుట బాగాలేదు. అందువల్లనే మీవంటి కమ్యూనిస్టులను కాంగ్రెసులో ఉండకూడదంటున్నారు," అంటూ జవాబు చెప్పారు.

రైతులకు - కూలీలకు మధ్య, కూలీలకు-కూలీలకు మధ్య కలహాలు పురిగొల్పి, తన పెత్తనాన్ని సుస్థిరం చేసుకోదలచిన యిట్టి మొఖాసాదార్ల అక్రమాలను స్థానిక కాంగ్రెసు వాదులుకూడా ఎదుర్కొంటే, ఇంత ధైర్యముతో తన ఆటలన్నీ ఆడగలిగేవాడా?

(1 వ పేజీ తరువాయి) హుంకారంతో కూడిన సామ్రాజ్యవాదదేశంగా గుర్తించలేదు. ఆసియా ప్రజల ఆశాజ్యోతిగా భ్రమపడేవారు. అలాగే ముస్సోలినీని కొంతకాలం ఇటలీ ఉద్ధారకుడుగా పొగడేవారు; కమ్యూనిజంలో వ్యక్తిస్వాతంత్ర్యం వుండదని, రూళ్ళకర్ర డిసిప్లిన్ అని, ఒక అపోహవుండేది.

కాని క్రమంగా కృష్ణారావుగారికి రెండవ ప్రపంచ సంగ్రామంలో సత్యం బోధపడింది. హిట్లరు, ముస్సోలినీ, టోజోలు లోకకంటకులని గ్రహించారు. వారివల్ల కలుగబోయే లోకవిపత్తును తెలిసికొన్నారు. మిత్రరాజ్య విజయాన్ని ఆశించారు. కొందరు కాంగ్రెసువాదులకు ఇది రుచించక విరసించినా, కృష్ణారావుగారు జంకలేదు. తమ ధర్మాన్ని, నిర్వర్తించారు. ఆకలిమంటలకు ఆహుతి అవుతున్న వారినిచూచి కన్నీరుకార్చారు. ఓదార్పు వ్యాసాలు అందించారు. అన్నార్తులకు అన్నం అందజేయడానికి కృషిచేస్తున్న ప్రజాసేవకులను ఉగ్గడించారు. పెద్దల ఆశీస్సులకంటె ప్రజాసేవకులకు గొప్ప బహుమానం మరేది కావాలి!

కృష్ణారావుగారిని ఒకసారి చూచిన [illegible] వారి విగ్రహం నేటికి కళ్ళకు [illegible] కల్పించుతుంది. విశాలమైన [illegible] పెద్ద కళ్లు, ముడతలు పడిన [illegible] మొఖం, వింతయిన విగ్రహం, వెనుక [illegible] వ్రేలాడుతూ నీటైన తలపాగా, [illegible] దిగే తెల్లని లాల్చీ, చేతిలో కర్ర; మరచిపో[illegible] మన్నా మరవలేము.

"కృష్ణాపత్రిక" ద్వారా తెలుగుభా[illegible] కృష్ణారావుగారుచేసిన సేవనెల్లకాలం ఆంధ్రు[illegible] జ్ఞాపకం వుంచుకుంటారు. వారికలంప్రౌఢం[illegible] గ్రాంధికభాషలో నడిచింది. వ్యావహారిక[illegible] లోనూ కదంతొక్కింది. భావగాంభీర్యం తొ[illegible] కిసలాడుతూ ఉంటుంది వారిరచనలో. ఎం[illegible] క్లిష్టవిషయాన్నయినా సులభంగా గ్రాహ్యం[illegible] చేయడానికి వారు ప్రయత్నించేవారు.

కృష్ణారావుగారు యిక మనమధ్య [illegible]డరు. వారు ఆశించిన కోర్కెలు అలా[illegible] వున్నాయి. భారత స్వాతంత్ర్యం యిం[illegible] మనం సాధించలేదు. ఆంధ్రులం ప్రత్యే[illegible] రాష్ట్రాన్ని సంపాదించలేదు. తెలుగు ప్రజ[illegible] కళలు, విద్యావ్యాప్తి, పరిశ్రమలు యిం[illegible] వెనుకబడే వున్నాయి. ప్రజా సేవకులం, ఆంధ్రులం, వారిఆశయాలను నెరవేర్చడానికి కృషిచేదాం. అదొకటే వారి ఆత్మకు సంతృప్తిని కూర్చే మార్గం. మనం అర్పించగల్గ జోహారులు కూడ అవే.

గుడ్లకు ఎగుమతి సౌకర్యాలు కలిగించాలి

బుడమేరు, తమ్మిలేరు మొదలగు డ్రైన్సు అన్నీ కొల్లేటిలోపడి, కొల్లేరు యెగతట్టి, ప్రతి సంవత్సరం కొన్నివేల యకరాల పైరు పాడవడం, ప్రభుత్వం కొంతవరకు రిమిషన్సు ఈయడం పరిపాటిగా జరుగుతూంది. ఈ నష్టాలవల్ల రైతులు కొల్లేటి నీటిలో బాతులను పెంచి, గ్రుడ్లవ్యాపారంచేయ మొదలుపెట్టారు. కాని ప్రభుత్వం ఎగుమతి సౌకర్యాలను అరికట్టింది. దీనితో గుడ్ల వ్యాపారస్థులకు విపరీతమైన నష్టం కలుగుతోంది.

ఈగుడ్లు సివిలియన్సుకే విరివిగా సప్లయి చేస్తుండేవారు. లోగడ ఆకివీడు, పల్లెవాడ, కైకలూరు, నీరవాసరం, అత్తిలి, స్టేషనుల నుంచి బొంబాయి, సికింద్రాబాద్, బెంగుళూరు, వైజాగ్, రాజమండ్రి, బెజవాడ మొదలైన ప్రాంతాలకు సప్లయి అవుతూవుండేవి. కైకలూరునుంచి 40, పల్లెవాడనుంచి 10, ఆకివీడు నుంచి 45, నీరవాసరంనుంచి 20, అత్తిలి నుంచి 20, మొత్తం 135 బుట్టలవరకు ప్రతిరోజు ఎగుమతి చేసేవారు. బుట్ట 1కి 300 గుడ్లుంటాయి. అనగా ఒక్కొక్క సీజనులో 40 వేలవరకు ఎగుమతి అయేవి. బాతులు 70 వేలు, పరములు 100 ఉండేవి.

1944 సెప్టెంబరులో మద్రాసు రాష్ట్రీయు తరుగు ప్రాంతమను ఉద్దేశముతో యితర రాష్ట్రాలకు గ్రుడ్ల యెగుమతిని ప్రభుత్వం నిషేధించింది. దానిపైన యెంతో ఆందోళన చేయగా, మరల రెండు నెలలవరకు పర్మిషన్ యిచ్చింది. కాని జనవరిలో తిరిగి నిషేధించింది. 'గోరుచుట్టుపైరోకటిపో' టన్నట్లు కృష్ణాజిల్లా కలెక్టరుగారు కైకలూరు, పల్లెవాడ, స్టేషనులలో బుక్కింగు క్లోజ్‌చేయమని ఆర్డరిచ్చారు. దీనితో, ఉన్న అవకాశం కాస్తా ఊడిపోయింది. ఇప్పటి ఆర్డరు ప్రకారం ఒక్క ఆకివీడు స్టేషనునుంచి రోజు 1కి 20 బుట్టల ఎగుమతికి మాత్రమే పర్మిషన్ యిచ్చారు. రైల్వేశాఖవారు వైజాగుకుగాని, మద్రాసు పైభాగానికిగాని, ఎగుమతికి అవకాశము కల్గించుటలేదు. కైకలూరు స్టేషను నుంచి మిలిటరీ సప్లయికిగాను మిలిటరీ, కంట్రాక్టరుకు ప్రత్యేకంగా 10 బుట్టలకు డి. టి. ఎస్. (ట్రాఫిక్) పర్మిషన్ ఉంది. అనగా మొత్తం 9000 గ్రుడ్లకు మాత్రమే ఎగుమతి అవకాశాలున్నాయి.

సీజన్సు — 1. నవంబరు, డిశంబరు, జనవరి నెలలు. 2. మార్చి, ఏప్రిల్, మే నెలలు. 3. జూలై, ఆగస్టు సెప్టెంబరు నెలలు. వీనిలో 1 - 3 సీజనులలో గ్రుడ్లు విరివిగా పెడతాయి. 2 వ సీజనులో తగ్గుతాయి.

ఇప్పుడు బాతులసంఖ్య 70 వేలనుంచి 1 లక్షవరకు పెరిగింది. పరముల సంఖ్య 100 నుంచి 125 వరకు పెరిగింది. ఒక్కొక్క పరములో 300 మొదలు 1000 వరకు బాతులుంటాయి. మంచి సీజనులో యీ లక్ష బాతులు 60 వేల నుంచి 70 వేలవరకు గ్రుడ్లు పెడతాయి. తరుగు సీజనులో కూడా 30 వేలకు తక్కువగాకుండా గుడ్లు పెడతాయి. యీ పరిస్థితిలో మొత్తం 9000 గుడ్లకు మాత్రమే ఎగుమతికి అవకాశముంటే మిగిలిన 50, 60 వేల గుడ్లు నిల్వ ఉండిపోతాయి. 10 రోజులకుమించి గుడ్లు నిల్వఉండడం కష్టం. రోజుకి 20 బుట్టలకు పర్మిషన్ ఉంటుటవల్ల పెద్ద వ్యాపారస్థులకు మాత్రమే ఆ అవకాశం లభించుతోంది. యితర రాష్ట్రాలకు కూడా మద్రాసు నుంచి 5000 గుడ్ల ఎగుమతికి ఇద్దరుకో, ముగ్గురికో, అవకాశమున్నట్లు తెలుస్తోంది. వారు పరములలోకివచ్చి 100 కి రు 3-8-0, 4-0-0 ధరయిచ్చికొని, రు 6-0-0 రు 7-0-0 లకు అమ్ముకొని లాభాలు తీస్తున్నారు.

యీ విధంగా గుడ్లు మిగిలిపోవడం ద్వారానూ, తక్కువ ధరలకే అమ్మవలసి వచ్చుటచేత, చిన్న చిన్న వ్యాపారస్థులు తమ కష్టార్జితమును పొందలేక నష్టపడుతున్నారు.

కాబట్టి ప్రభుత్వంవెంటనే జోక్యంకల్గించుకొని, ఈ దిగువ విధముగా చేయాలని కోరుచున్నాను.

1. అన్ని రాష్ట్రాలకు ఎగుమతి అవకాశమిస్తూ, పూర్తి ఎగుమతి సౌకర్యాలు కల్గించాలి.

లేదా మధ్యవ్యాపారస్థుల ద్వారాగాక, ప్రభుత్వమే సరాసరి గ్రుడ్లను కొనుటకు ఒక కంపెనీని యీ ప్రాంతంలో ఏర్పర్చాలి.

2. 60 వేల గుడ్లు యెప్పటికప్పుడు ఎగుమతి చేయుటకుగాను కనీసం 200 బుట్టలకైనా (రోజు 1కి) పర్మిషన్ ఈయాలి.

3. ఒక్క ఆకివీడునుంచే గాక, పూర్వంవలె అన్ని స్టేషనులలో నుంచి ఎగుమతికి అవకాశం కల్గించాలి.

— అట్లూరి పూర్ణచలపతిరావు

విద్యావ్యాప్తికి ఆటంకాలు తొలగించాలి

రాష్ట్రంలో అన్నిమూలలా యిప్పుడే హైస్కూళ్ళు తెరిచారు. కాలేజీలుకూడా తెరుస్తున్నారు. కాని విద్యార్థుల్ని చేర్చుకొనుటలేదనే వార్తలు అన్ని ప్రాంతాలనుంచి వస్తు న్నాయి. పత్రికలనిండా యిదే ఆందోళన. కొన్ని ప్రదేశా లలో యితరచోట్లనుండి నూతనంగా వచ్చిన విద్యార్థులకే గాక, ఆస్కూళ్ళల్లోనే క్రితంసంవత్సరం చదివిన విద్యార్థులకు గూడ సీట్లు లేవని నిరాకరిస్తున్నారు. కాలేజీలలో కూడా ఇదే పరిస్థితి. సైన్సుగ్రూపులలో చేర్చుకొనేవారి సంఖ్య ఇప్పటికంటే హెచ్చరాదని విశ్వవిద్యాలయం నిర్ణయించుట చేత, అనేకమంది విద్యార్థులు సీట్లకోసం నానాఅగచాట్లు పడుతూ, కాలికి బలపం గట్టుకొని తిరగవలసి వస్తుంది.

అధికారుల నిర్లక్ష్యం

పిదప హైస్కూళ్ళు తెరవగానే, ప్రధాన విద్యాకేంద్రా లలో యీ సీట్లసమస్య విద్యార్థులను, విద్యాలయాధికారు లను ఎదుర్కొంది. సీట్లను పెంచాలని విద్యార్థి సంఘాలు పెద్దల - తలిదండ్రుల సహకారంతో ఆందోళనచేశాయి. అనేక ప్రాంతాలలో విద్యార్థులను ఎక్కువగా స్కూళ్లలో చేర్చగల్గారు. కాని కొన్ని ప్రదేశాలలో స్కూలులో చేర వచ్చిన విద్యార్థులనుండి స్కూలు అధికారులు ఏవేవో సాకులుచెప్పి వేలకువేలు రూపాయలు వసూలుచేశారు. ఇందులో అగ్రగాంబూలం కృష్ణాజిల్లాబోర్డుది. అనేక బోర్డు హైస్కూళ్ళలో నూతనంగా చేరవచ్చిన ప్రతివిద్యార్థినుండి 5 మంది 25 రూపాయలవరకు వసూలుచేశారు. ఈ డబ్బుకు లెక్కాపత్రం చెప్పినవారులేరు. అదనంగా నిర్మించిన పాకలు - ఏర్పాట్లు చాల తక్కువ.

పిరటి అనుభవంనుండి మన విద్యాశాఖాధికారులు నేర్చు కొన్నదేదీలేదు. స్కూళ్ళు తెరచేకాలం వచ్చినా, విద్యా లయాధికారులు నూతనంగా కళాశాలలకు, హైస్కూళ్ళకు అధికంగా వస్తున్న విద్యార్థులను చేర్చుకోడానికి తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయలేదు. నూతనంగా రాబోయే యీ సీట్ల సమస్యను గురించి, ప్రత్యేక ఏర్పాట్లు చేయ పూనుకోలేదు. ఈకాలంలో విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగు చున్నది యీక్రింది విషయాలు తెలియజేయగలవు:

1943-44 సం॥ లో బందరు కాలేజీలోని విద్యార్థుల సంఖ్య సుమారు 760. మరుసటి సంవత్సరం 1944-45 కి సుమారు 1200 కి పెరిగింది. పైగా అనేక మంది సీట్లు దొరక్క తిరిగిపోవలసివచ్చింది. నిరుడుఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాలలోని 600 విద్యార్థుల సీట్లకు 1700 అప్లికేషన్లు వచ్చినట్లు తెలుస్తోంది. సుమారు వెయ్యి పైగా తిరస్కరించ బడ్డాయి.

———★———

ఈ సీట్లకొరత యెందుకు వచ్చింది? దీనిని తీర్చడానికి విద్యాశాఖాధికారుల ప్రయత్నం యేమిటి?

విద్యాభిలాష

యుద్ధ కారణంగా ప్రజలలో ప్రబలిన నూతన వికాసంతో తమ పుత్రులను విద్యావంతులను చేయవలెననే ఆకాంక్ష ఆంధ్ర ప్రజాసామాన్యంలో పెంపొందింది. తాము ఆర్థికంగా అనేక యిక్కట్టులకు లోనయినా, తమ పుత్రులను విద్యా వంతులుగాజేసినచో తమకు శాంతి సౌఖ్యాలు కూర్చగలరనే ఆశతో తలిదండ్రులు అనేక కష్టనష్టాలకోర్చి, నేటి విపరీత పరిస్థితులలో కూడ తమ పుత్రులను విద్యాలయాలకు పంపు తున్నారు.

నూటికి ఇద్దరుకంటె అధికంగా ఆంధ్ర ప్రజలలో విశ్వ విద్యాలయ విద్య నభ్యసించిన వారుండరు. అయినా, ప్రజా సామాన్యంలో ప్రబలిన విద్యాభిలాషకు విద్యాశాఖాధికారులు గాని, ప్రభుత్వంగాని, తగినంతగా చేయూత నివ్వటంలేదు. పైగానిరుత్సాహపర్చ చూస్తున్నారు. ప్రభుత్వం నూతనకళాశా లలనిర్మాణమునకు పూనుకొనుటలేదు. యుద్ధానంతరంవరకు లోకల్‌బోర్డులు ప్రస్తుతంకన్నా యెక్కువగా విద్యకోసం ఖర్చుపెట్టకూడదని విద్యాశాఖాధికారినుంచి అన్ని జిల్లాబోర్డు లకు తాఖీదులు అందినట్లు తెలుస్తూంది.

ప్రభుత్వ వైఖరి

ఈ సంవత్సరం మద్రాసు రాష్ట్ర బడ్జటులో రు. 80లక్షల 15 వేలు నిలవఉన్నా, ప్రభుత్వం దినదినాభివృద్ధి పొందా లసిన విద్యా సౌకర్యముల విషయంలో ఉపేక్షవహిస్తూంది.

ఈ మద్రాసు ప్రభుత్వమే ప్రతిసంవత్సరం మద్రాసు - అన్నామలై విశ్వ విద్యాలయాలకు యిస్తున్న గ్రాంటును నూటికి 50 వంతులు పెంచింది. కాని ఆంధ్రవిశ్వవిద్యాలయా నికి 25 వంతులు కూడ పెంచలేదు. అనేక ప్రాంతాలలో నూతనంగా కళాశాలలను, స్కూళ్ళనునిర్మించుటకు అక్కడి పెద్దలు ప్రయత్నాలు చేస్తూంటే, ప్రభుత్వంఅట్టి ప్రయత్నా లను ప్రోత్సహించుటకు బదులు నిరుత్సాహ పరుస్తూంది. ఉదాహరణకు చూడండి. బందరు మున్సిపాలిటీ-మున్సిపల్ హైస్కూలు స్థాపనకు అనుమతిని కోరగా నిరాకరించింది ప్రభుత్వం.

గుడ్లవల్లేరు ప్రజలు లక్షరూపాయలకు పైగా డబ్బు హైస్కూలు కొరకు వసూలుజేసినా, యింతవరకు డి. పి. ఐ. రికగ్నిషను ఈయలేదు. కూచిపూడి పెంటరురో హైస్కూలును స్థాపించుటకు అచ్చటి గ్రామ ప్రజలకృషికి తోడ్పడుటకు బదులు, యీ సంవత్సరం రికగ్నిషన్ ఈయక వారి ప్రయత్నాలను నిరుత్సాహ పర్చారు విద్యాశాఖాధికారి. ఈపై ఉదాహరణలే చాలు ప్రభుత్వం, విద్యాశాఖలోని వారి తాబేదారులు అనుసరించుచున్న పంథా ఎలా విద్యావ్యాప్తిని పెంపొందించుటకు బదులు, అరికడుతూందో స్పష్టంచేయ డానికి.

కుంటి సమాధానాలు

ఈ అభివృద్ధి నిరోధక పంథాను సమర్థించుకుంటూ వీరే మంటున్నారో చూదాం.

రోజురోజుకూ అధికమవుతున్న విద్యార్థుల సంఖ్యకు తగిన ఏర్పాట్లు చేయలేకుండా వున్నామని, అందుకు అవ సరమైన ఆర్థికబలం తమకు లేదని, వీరు చెప్పే సమా ధానాల్లో ముఖ్యమైనది. కాని ఇది వట్టి కుంటిసమాధానం. ఎందువల్లనంటే - యుద్ధమయిన తరువాత, భారతదేశ పున ర్నిర్మాణమునకు ఖర్చుచేయాలని అట్టిపెట్టిన ధనమును అవ సరమైన అన్ని లోకలుబోర్డులకు గ్రాంటులుగాయిచ్చి విద్యా వ్యాప్తికి తోడ్పడవచ్చు: అలా తోడ్పడాలి కూడా. విద్యా వ్యాప్తిని ఆటంక పరచి చేసే దేశ పునర్నిర్మాణ మేమిటి?

ఇంకొక కారణం: ఉపాధ్యాయులు చాలినంతమంది లేరని. తర్ఫీదయిన ఉపాధ్యాయులు వెంటనే అన్ని హైస్కూ ళ్ళకు దొరకక పోవచ్చు. దీనికి ముఖ్యకారణం ఉపాధ్యా యుల వేతనాలు. ప్రభుత్వం తాము తయారుచేసిన సార్జెంటు ప్రణాళికలోని సూచనల ప్రకారం ఉపాధ్యాయుల వేతనాలు నిర్ణయించాలి. ట్రెయినింగులో ప్యాసవని విద్యావంతులను కింది తరగతులకు ఉపాధ్యాయులుగా నిర్ణయించాలి. అనేక సంవత్సరములుగాఉపాధ్యాయులుగా ఉన్నవారికి ప్రమోషన్లు ఇవ్వాలి. తక్కువ కాలంలో ఉపాధ్యాయుల పరీక్ష ప్యాస గుటకు అనువుగా బి. యి. డి. డిగ్రీ కాలమును తగ్గిం చాలి. ఈఏర్పాటులు, విద్యావంతులలోని నిరుద్యోగ సమ స్యను పరిష్కరించడానికూడా కొంతవరకు తోడ్పడ గలవు.

వెంటనే పూనుకోవాలి

ప్రభుత్వం, లోకల్‌బోర్డులు వెంటనే యీ క్రింది సూచ నలను అమలు జరిపేలా విద్యార్థి సంఘాలు - విద్యార్థుల తలిదండ్రులు, పత్రికలు ఆందోళన చేయాలి.

1. నూతనంగా కళాశాలలను, హైస్కూళ్ళను ఏర్ప రచు ప్రయత్నములను ప్రభుత్వం ప్రోత్సహించాలి. అవ సరమైనచో, అట్టి విద్యాలయాలకు ప్రత్యేక గ్రాంటులు యిచ్చి వెంటనే తెరచునట్లు చూడాలి.

2. లోకల్‌బోర్డులకుప్రభుత్వంఇచ్చే విద్యా గ్రాంటులను అధికంజేయాలి. యుద్ధానంతరం వరకు విద్యకొరకు అధి కంగా ఖర్చుచేయరాదనే నిర్ణయమును తొలగించాలి.

3. విద్యార్థుల సంఖ్య అధికంగా పెరుగుచున్న అన్ని స్కూళ్ళలోను షిఫ్టు పద్ధతిని అమలుజరపాలి. షిఫ్టు పద్ధతిని అమలు జరుపుటకు ఉపాధ్యాయుల సంఖ్యను అధికం చేయాలి.

4. హైస్కూళ్లలోని పైతరగతులలో ఒక్కొక్క సెక్షనులో ఉండవలసినవిద్యార్థుల సంఖ్యను45నుంచి 60వరకు పెంచాలి. ఉపాధ్యాయుల కొరతవల్ల కలిగే చిక్కుకూడా ఈవిధంగా తగ్గించ వీలగును.

5. కాలేజీలలో సైన్సు గ్రూపుల విషయంలో ఉన్న విద్యార్థుల సంఖ్య నిర్ణయమును తొలగించాలి. సైన్సుగ్రూపు విద్యార్థులకు ప్రాక్టికల్సు విషయంలో యెక్కువ షిఫ్టులు యేర్పాటు జేయాలి. అందుకుగాను ప్రభుత్వం విద్యాలయా లలోని లేబరేటరీలకు కావలసిన రసాయనిక పదార్థములు సక్రమంగా సరఫరా అగునట్లు చూడాలి.

ప్రభుత్వం పై సూచనలను యీ సంవత్సరమే అమలు జరుపునట్లుచూడాలి. స్కూళ్ళలో చేర్చుకొను తేదీలు ఇంకా పొడిగించి అయినను, విద్యార్థులను చేర్చుకొనుటకు అవసర మైన ఏర్పాట్లు వెంటనే చేయాలి. అవసరమైన శలవలను తగ్గించవచ్చుగాని, వేలకొలది విద్యార్థులు విద్యను పొందు అవకాశమును పోగొట్టరాదు.

యుద్ధకాలంలో కూడ యింగ్లండులో విద్యా పరి స్థితులు సాఫీగా సాగిపోయినాయి. కాని ఇంగ్లండులోని విద్యార్థుల సంఖ్యనుపోల్చినచో మన విద్యార్థులసంఖ్యనూటికి 25 వ వంతుకూడ లేదు.

అట్టి పరిస్థితులలో యిచ్చటి విద్యార్థులకు తగిన సౌకర్యములు కలుగజేయ లేకపోవుట ప్రభుత్వంయొక్క అసమర్థతను వెల్లడిచేస్తూంది.

ఆంధ్ర ప్రజలు, ముఖ్యంగా విద్యావేత్తలు, ఆంధ్ర విద్యా ర్థుల నెదుర్కొనుచున్న యీ సమస్యను పరిష్కరించుటకు ఆందోళనజేయ విజ్ఞప్తి చేయుచున్నాను. విద్యావ్యాప్తికి విశ్వవిద్యాలయం తగినంతగా కృషిచేయుటకు ఆందోళన చేయవలసినబాధ్యత ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు సభ్యు లదై యున్నది. ఆంధ్రదేశంలోని మున్సిపాలిటీలన్ని మద్రాసు కార్పొరేషనును యీ విషయంలో ఆదర్శంగాతీసు కొని, విద్యార్థుల కష్టముల నివారణకు కృషిజేయ విజ్ఞప్తి జేయుచున్నాను.

యస్. వి. నరసయ్య,
(ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి)

అష్టి - చీమూరు నిందితుల్ని కాపాడండి!

★

"అష్టి - చీమూరు - లీటల్ కేసులో 24 గురు నిందితు లకు ఉరిశిక్షలు విధించబడిన సంగతి అందరూ యెరిగిన విషయమే. ఫిబ్రవరి 1943 లో వీరిని ఉరికంబాలనుంచి కాపాడ్డానికి "పాన్సీ (ఉరి)నివారకసమితి"యేర్పడింది. హై కోర్టులోను, ఫెడరల్‌కోర్టులోను, ప్రివీకౌన్సిల్‌లోను,వారితర ఫున కేసులు నడపడానికి ధన సహాయం చేయవలసినదిగా యీసమితి దేశానికి విజ్ఞప్తి చేసింది. ధనికులు, పేదలు చాలమంది యీ నిధికి సహాయంచేశారు. ఈసమితికృషిఫలి తంగా24గురునిందితులలో17గురికి ఉరిశిక్షతొలగింది.మిగతా 7 గురిని కూడా కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉంది. డాక్టర్ కేదార్, ఎ. ఘాటే గారల (న్యాయవాదులు) చాక చక్యంవల్ల వీరింకా బ్రతికివున్నారు. వీరి తరఫున ప్రివీ కౌన్సిల్‌లో పోరాడవలసియుంది. ఇందుకు దాదాపు 25 000 రూపాయలు అవసరం. దేశీయులెల్లరు ఈనిధికి సహాయం చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

అనసూయాబాయికాళే (పాన్సీ నివారక్ సమితి అధ్యక్షు రాలు). ఆనందభవన్, ధంతోళి, నాగపూర్.

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE